

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

నాణ్యత, సాంకేతికత కలగలిపి పటిష్టంగా గ్రామీణ రహదారులు

ఏఐఐబీ నిధులతో పల్లెల్లో పక్కా రోడ్లు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

14

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాకి సొమ్ము

అక్టోబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు: మంత్రి నాదెండ్ల

13

# ప్రతినెలా 1న పేదల సేవలో...

ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి. ప్రతి కుటుంబమూ సంక్షేమ ఫలాలు అందుకోవాలి. కూటమి ప్రభుత్వ లక్ష్యమిదే. అందుకే ప్రతి మాసాన్నీ 'పేదల సేవతో' ప్రారంభించాలనుకుంటున్నాం. ప్యాలెస్సుల్లో కూర్చునే పాలకులకు ప్రజల కష్టాలు తెలియవు. కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలంటే -పేదల గుమ్మం తొక్కాలి. కూటమి ప్రభుత్వం అదే చేస్తోంది. ఇప్పుడు మీ ముందుకు వచ్చింది కూడా అందుకే. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశాడు. గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఒకవిధంగా యజ్ఞమే చేస్తోంది. నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా తీర్చిదిద్దుతామని మీకు హామీ ఇస్తున్నా.

-మద్దిరాలపాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు



- ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు.. ప్రతి కుటుంబానికి సంక్షేమం
- అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు
- గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
- తప్పులు చేసి ఎదురుదాడికి దిగితే.. చర్యలకు వెనుకాడం
- వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యివాడి.. తిరుమల పవిత్రత దెబ్బతీశారు
- దేవుడికి నైవేద్యం పెట్టి... తప్పు చేయలేదని బుకాయింపా?
- సుపరిపాలన కోసం దాదాపు యజ్ఞమే చేస్తున్నాం
- శాఖలను సమీక్షిస్తుంటే.. షాకింగ్ నిజాలు వెలుగు చూస్తున్నాయి
- 'ఇది మంచి ప్రభుత్వం'లో సీఎం చంద్రబాబు నాయుడు

- వివరాలు 2 లో..

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా..

## వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు

- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించిన మంత్రి



4 లో

అందుబాటులో ఉంటాం..

## సమస్యలు పరిష్కరిస్తాం

- మిషన్ రాయలసీమతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం
- ఎన్.కోటూరు ప్రజావేదిక సభలో మంత్రి లోకేష్



5

## పొలిటికల్ పెన్‌కౌంటర్



కల్తీనెయ్యితో తిరుపతి లడ్డూ పవిత్రతను దెబ్బతీసిన జగన్‌రెడ్డి.. ప్రశ్నించిన పాలకపక్షంపై ఎదురుదాడికి దిగడం విడ్డూరం. తప్పును సమర్థించుకోడానికి మీడియా ముందుకు వచ్చిన జగన్.. సూటిగా విషయం మాట్లాడకుండా చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం చేయడం మరీ విడ్డూరం!

పర్వర్షన్, డైవర్షన్
ఫ్యానుగాళ్ల పేటెంటు!
అది తెలిసే పీకేస్తిరి
ప్రజలంతా.. ఫిల్మెంటు!?

స్వామిమీద భక్తి లేదు
లేశమైన భయంలేదు..!
గోవిందుని సన్నిధిపై
గౌరవమూ.. అసలె లేదు!!

భక్తకోటి మనసంతా
కెలికేస్తివి జలగన్నా?
భరతఖండమొక్కసారి
భగ్గుమనెను.. చూడన్నా!!

అపదమొక్కులవాడికి
వేసినావు.. అపచారం!
బాబుపైన నిందలేసి..
వేస్తున్నవు దుష్ప్రచారం?

-మహాదేవ

అఖండ విజయంతో పవిత్ర బాధ్యత అప్పగించారు..

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందాం

- టీటీడీ పవిత్రతను కాపాడతాం
- పనిచేయడంతో పాటు చేసిన పనిని చెప్పుకోవాలి
- "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలిపెట్టను
- "ఉత్తమ కార్యకర్త", "మన టీడీపీ యాప్ ఛాంపియన్స్" సమావేశంలో మంత్రి నారా లోకేష్

3 లో




తిరుమల పవిత్రతను

## దెబ్బతీశారు

- ప్రజల మనోభావాలతో వైసీపీ పాలకుల చెలగాటం
- శ్రీవారి లడ్డూ వివాదంపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్

13



ప్రభుత్వ బడులను

## ఐదేళ్లలో దేశానికే ఆదర్శంగా దిద్దుతాం

- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన

6 లో

బ్యాంక్ మేనేజర్ నిర్వాకం...

## రూ.50 లక్షలు స్వాహా

- దరఖాస్తు చేసుకున్న వ్యక్తి పేరుపై రుణం
- ఎస్పీ, కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు
- న్యాయం చేయాలని టీడీపీ కార్యాలయంలో వినతిపత్రం



- వివరాలు 11 లో..

కల్తీ నెయ్యి కేసులో

## దోషి జగనే..

- కోట్లాది హైందవ భక్తుల వేళ్లన్నీ ఆయనవైపే చూపిస్తున్నాయి
- దానికి సమాధానం చెప్పకుండా ప్రభుత్వంపై విమర్శలా?
- 100 రోజుల చంద్రబాబు పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



- వివరాలు 10 లో..




## ప్రతినెలా 1న

# పేదల సేవలో...

- ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు.. ప్రతి కుటుంబానికి సంక్షేమం
- అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పెంఛన్లు
- గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
- తప్పులు చేసి ఎదురుదాడికి దిగితే.. చర్యలకు వెనుకాడం
- వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యివాడి.. తిరుమల పవిత్రత దెబ్బతీశారు
- దేవుడికి నైవేద్యం పెట్టి... తప్పు చేయలేదని బుకాయింపా?
- సుపరిపాలన కోసం దాదాపు యజ్ఞమే చేస్తున్నాం
- శాఖలను సమీక్షిస్తుంటే.. షాకిగ్ నిజాలు వెలుగు చూస్తున్నాయి
- 'ఇది మంచి ప్రభుత్వం'లో సీఎం చంద్రబాబు నాయుడు

ప్రకాశం జిల్లా/ మద్దిరాలపాడు (చైతన్య రథం): ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు... ప్రతి కుటుంబానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి నెల 1న 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞమే చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మద్దిరాలపాడులో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఇళ్లకువెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

### బలవంతంగా సభలకు రావాలనే వేధింపులు లేవు

'నేను చాలామంది సీఎంలను చూశాను కానీ... గత ప్రభుత్వంలో ఉన్నటువంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ప్రజల మధ్యకువచ్చారా? మీ సమస్యలు తెలుసుకున్నారా? పరిష్కరించారా? ఎక్కడికన్నా వెళ్తే ఆ పరిసరాల్లో చెట్లు నరికించేవారు... ప్రజలు ఎవరూ చూడకుండా పరదాలు కట్టించేవారు. ఇష్టమున్నా, లేకున్నా ప్రజలు ఆయన సభలకు రావాలి. లేదంటే ఇంటికి వచ్చే నీళ్లో, రేషన్ కట్ చేస్తారు. ఆ అరాచకాలన్నీ భరించలేక ప్రజలు వారి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారు. పాలనలో మార్పులు తీసుకొచ్చి, ప్రజలకు మరింత సేవ అందించాలని నేను,నా మిత్రుడు పవన్‌కళ్యాణ్, నరేంద్రమోదీ నిర్ణయించుకున్నాం. ఈ గ్రామంలోనే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నాను. సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడానికే మీ వద్దకు వస్తున్నా. పఠాన్ ఖాజావలి అనే వ్యక్తి ఇంటికి వెళ్లా. ఆయనకు తల్లి,భార్య,కొడుకు, కూతురు ఉన్నారు. అతని తల్లికి రూ.4 వేలు పెన్షన్ వస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో వారి ఇద్దరి బిడ్డలను చదివించలేకపోయారు. వారిని ప్రభుత్వమే చదివిస్తుంది.ఖాజావలి కుటుంబానికి 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది. 2 బిల్లులు కూడా మంజూరుచేశాం. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.65,150 బిల్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ఆ డబ్బులను మీ అందరి సమక్షంలో వారి కుటుంబానికి ఇస్తున్నాం. దేశంలోనే మొదటి సారిగా ఎన్టీఆర్ పింఛన్ల విధానాన్ని రూ.35లతో ప్రారంభించారు. తర్వాత దాన్నినేను రూ.70కి పెంచాను. 2014లో అధికారంలోకి రాగానే మళ్లీ రూ.2 వేలకు పెంచాను. ఇప్పుడు రూ.4వేలకు పెంచాను. యేడాదికి సుమారు రూ.35 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు అవుతోంది. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల పింఛన్లు కూడా కలిపి జూలైలో రూ.7 వేలు అందించాం. 1న సెలవు రోజు వస్తే ఉద్యోగులు, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఒకరోజు ముందే పింఛన్లు ఇచ్చాం. పేదల సేవలో భాగంగా ప్రతి పేదవాడి ఇంటికివెళ్లి కష్టాలు తెలుసుకు నేలా పింఛన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పెన్షన్లను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారు చేశారు. దొంగ సర్టిఫికేట్లు తెచ్చుకుని వికలాంగుల కోటాలో పించన్లు తీసుకున్నారు.అర్హులందరికీ పింఛనుఅందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కానీ తప్పుడు సర్టిఫికేట్లతో లబ్ధిపొందాలని చూస్తే చర్యలుంటాయి. డాక్టర్లు ఇష్టాను సారంగా వ్యవహరిస్తే ఉద్యోగాలకు ఎసరువస్తుంది.ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉంది. గత ఐదేళ్లలో ఊరికో సైకో తయారయ్యాడు.ఎదురుదాడి చేస్తే భయపడటం కాదు. తాటతీస్తా'అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

### ప్రతి కుటుంబానికి సొంతింటి నిర్మాణం

'ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్లులేవు. వారందరికీ స్థలమిచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. తద్వారా బలహీనవర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి. మేము అనుకుంటే 2 లక్షల మందితో సభలు పెట్టొచ్చు. కానీ గ్రామస్థాయిలో అయితే నేరుగా మిమ్మల్ని కలవొచ్చు. నేను వచ్చింది మిమ్మలన్ని చూడటానికి. ఎటువంటి ఆర్భాటాలు, హంగులు లేకుండా వచ్చా. ఆర్భాటాలు చేస్తే ఏమీ రాదు. నేను చేసే పనులతో మీ జీవితాల్లో మార్పులు రావాలనేదే ఆలోచన. గాడితప్పిన పాలన గాడిన పెడుతున్నాం. ప్రజలు నమ్మి 93 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారు. ప్రజలు గెలవాలి. రాష్ట్రాన్ని నిలబెట్టాలి. మీ భవిష్యత్తు బాగుండాలని ఓట్లు వేశారు. గత పాలకుల విధానాలతో అప్పటికే రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. మీరు 21మంది ఎంపీలను ఇవ్వడంతో ఢిల్లీలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. కేంద్రం కూడా సహకరిస్తోంది. మీరు చూపిన చొరవే రాష్ట్రాన్ని నిలబెడుతోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం

'విచ్చలవిడితనంతో రూ.10లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి. వాటిని పోగొట్టుకోకూడదు. అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నాం. 7 ప్రధాన అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. కేంద్రం నుండి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు. వాటిని మేమొచ్చి ఇవ్వడంతో కేంద్రం నుండి రూ.12 వందల కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ వచ్చింది. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చాలా రాష్ట్రాలు రాష్ట్రవాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్రంవాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించాం. అన్ని వ్యవస్థలను నాశనం చేశారు. విధ్వంసం చేశారు. శ్రమించి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం. ఎవరో ఒకరు వచ్చి మేము అది చేస్తా ఇది చేస్తా అంటే నమ్మి ఓట్లు వేస్తున్నారు. దీంతో కుదుటపడుతున్న రాష్ట్రాన్ని మళ్లీ కిందకు లాగుతున్నారు. స్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధిని వేగంగా చేసుకోవచ్చు' అని సీఎం వివరించారు.

### అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక తెచ్చుకోండి

'మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే మీ భూమి మీకు దక్కకుండా పోయేది. రాజముద్రతో మళ్లీ మీకు పాసుపుస్తకాలు అందిస్తాం. గత పాలకులు ఏంచేసినా చెల్లుతుందని వ్యవహరించారు. 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. దుర్మార్గులు వాటిని కూడా గతంలో మూసేశారు.

ఇక్కడే గుండ్లకమ్మ ఉంది, మీకు అవసరమైతే మీ ట్రాక్టర్ తీసుకెళ్లండి. ఎడ్లబండిని తీసుకెళ్ళైనా ఇసుక తెచ్చుకోండి. మీకు అందుబాటులో ఉన్న చోటనుండి స్వేచ్ఛగా ఇసుక తీసుకెళ్లండి. మీకు ఎక్కడ కావాలంటే అక్కడి నుండి ఇసుక తీసుకెళ్లండి. కానీ అతిగా తవ్వకుండా భూగర్భ జలాలకు ఇబ్బంది లేకుండా తవ్వకాలు చేయాలని సూచిస్తున్నా. ఇసుక దొరకని ప్రాంతాలవారు 24 గంటలపాటు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. నాసిరకం మద్యంతో గత ఐదేళ్లు విచ్చలవిడిగా దోచేశారు. రూ.90 ఉండాల్సిన క్వార్టర్ ధరను రూ.149లకు అమ్మి దోచుకున్నారు. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది. వాటిని కూడా వినియోగించుకుందాం. పోలవరానికి రూ.12,500 కోట్లు, అమరావతికి రూ.15 వేల కోట్లు, 3 పారిశ్రామిక కారిడార్లకు రూ.5 వేల కోట్లు కేంద్రం ఇచ్చింది. 70 ఏళ్ల పైబడిన వారికి రూ.6 లక్షల దాకా ఆరోగ్య బీమా ఇచ్చింది' అని సీఎం వివరించారు.

### 3నెలల్లోనే ఇంట్లోంచే పిచ్చిమాటలు

ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు, ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కపనైనా చేశారా? ప్రతి మతస్తుడికి ఆ మతంపై విశ్వాసం ఉంటుంది. తిరుమల పవిత్రతను గత పాలకులు దెబ్బతీశారు. లడ్డులో కల్తీ నెయ్యి వాడారు. రూ.320లకే నెయ్యి వస్తుందని కల్తీ నెయ్యితో దేవుడుకి నైవేద్యం పెట్టారు. ఇప్పుడు మేం తప్పు చేయలేదు, టెండర్లు పిలిచామని బుకాయిస్తున్నారు. కనీసం రూ.500లకు వచ్చే నెయ్యి రూ.320లకే ఇస్తున్నారంటే ఆలోచించాలి కదా? ఈవిధంగా ప్రవర్తిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినవా? వైసీపీ ప్రభుత్వంలో ప్రసాదం, దర్శనాలు, అన్నప్రసాదం ఏమీ బాగోలేవు. నేను సీఎం అవ్వగానే టీటీడీలో కొత్త ఈఓను నియమించి ప్రక్షాళన చేపట్టాం. లడ్డులో నాణ్యత పెంచాం. కల్తీ నెయ్యి తెచ్చి తిరుమల పవిత్రను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టాలా.? నంగనాచిగా మాట్లాడితే ప్రజలు నమ్ముతారా.? ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి టీటీడీ ఛైర్మన్‌గా చేశాడు. అతని పేరు చెప్పడం కూడా ఇష్టం లేదు. చేసిన తప్పులన్నీ చేసి ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారు' అని చంద్రబాబు మండిపడ్డారు.

### ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు...

'మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్‌ను ఢీకొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు. తర్వాత నరాసుర రక్తచరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసిన ఎవర్నీ వదలను. 24 గంటలూ నాకు ప్రజలే గుర్తుంటారు. ఏ2 మాట్లాడుతున్నాడు, నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి ఏమీ తెలీదట. నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్, నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తాం' అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## అఖండ విజయంతో పవిత్ర బాధ్యత అప్పగించారు..

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందాం



- టీటీడీ పవిత్రతను కాపాడతాం
- పనిచేయడంతో పాటు చేసిన పనిని చెప్పుకోవాలి
- "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలిపెట్టను
- "ఉత్తమ కార్యకర్త", "మన టీడీపీ యాప్ ఛాంపియన్స్" సమావేశంలో మంత్రి నారా లోకేష్

బంగారుపాళ్యం(చైతన్యరథం): ప్రజలు మనపై పవిత్ర బాధ్యత పెట్టారని, దానిని హుందాగా నెరవేర్చా లని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నా రు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించేందుకు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం చేరుకున్న మంత్రి నారా లోకేష్.. శుక్రవారం ఉదయం స్థానిక ఎస్ఎల్వి కళ్యాణ మండపంలో నిర్వహించిన "ఉత్తమ కార్యకర్త", "మన టీడీపీ యాప్ ఛాంపియన్స్" తో సమావేశం నిర్వహించారు. భవిష్యత్‌కు గ్యారెంటీ 2023-24 కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మన టీడీపీ యాప్ ద్వారా ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

### ప్రజలు మనపై పవిత్ర బాధ్యత పెట్టారు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడు తూ.. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం మనల్ని చాలా ఇబ్బందిపెట్టిందన్నారు. నాపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమ లు చేశారు. ఇదే బంగారుపాళ్యంలో యువగళం పాద యాత్ర దండయాత్రగా మారింది. పాదయాత్ర తర్వాత యువగళం, శంఖారావం కార్యక్రమాల ద్వారా ప్రజల్లో కి వెళ్లాను. 5 ఏళ్లు టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాగా కష్టపడ్డారు. పార్టీ పిలుపునిచ్చిన అనేక కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కూటమికి 164 సీట్లు కట్టబెట్టి మనపై పవిత్రమైన బాధ్యత పెట్టారు. దానిని హుందా గా నెరవేరుద్దామని మంత్రి లోకేష్ అన్నారు.

### చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చట్టపరిధిలో చర్యలు

చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడంతో పాటు వ్యవస్థలను నాశనం చేసిన అధికారులు, నాయకులపై చట్టపరిధిలో చర్యలు తీసు కుంటాం. వారిని చట్టప్రకారం శిక్షిస్తాం. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. క్యాన్సర్ గడ్డలా మారిన పాపాల పెద్దిరెడ్డిని వదిలి పెట్టం. చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### 100 రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చాం

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. మెగా డీఎస్సీ ద్వారా 16,400 పోస్టులు భర్తీ చేస్తున్నాం. వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4వేలకు పెంచాం. దివ్యాంగ పెన్షన్ ను రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచాం. శాశ్వత అంగవైకల్యం ఉన్నవారి పెన్షన్ రూ.5వేల నుంచి రూ.15వేలకు పెంచాం. పేదవారి ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. ఇసుక విధానాన్ని మెరుగు పరుస్తాం.

2019 కంటే తక్కువ ధరకు అందేలా చేస్తాం. పద్ధతి ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తాం. పాదయాత్రలో జగన్‌రెడ్డి రోజుకో అబద్ధం చెప్పారు. మేనిఫెస్టో గురించి జగన్‌రెడ్డి మాట్లాడం విడ్డూరంగా ఉంది. పాదయాత్రలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యా య ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాటతప్పారు. మేనిఫెస్టోలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అమలు చేయలేదు. ఆనాటి ముఖ్యమంత్రిగాని, మంత్రులుగాని ప్రజలను కలిసిన పాపాన పోలేదు. ఇప్పుడు ప్రజలకు మాకు మధ్య ఎలాంటి పరదాలు లేవని మంత్రి లోకేష్ అన్నారు.

### టీటీడీ పవిత్రతను కాపాడతాం

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని విని షాకయ్యాం. ఇందుకు సంబంధించిన రిపోర్ట్‌లు కూడా బయటపెట్టాం. తిరుమలలో ప్రమాణానికి సిద్ధ మని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సవాల్ విసిరారు.

నేను తిరుపతిలోనే ఉన్నా. ప్రమాణానికి సిద్ధం. దేవుడి దగ్గర కూడా రాజకీయాలు చేశారు. ప్రజాప్రభుత్వం టీటీడీని ప్రక్షాళన చేస్తుంది. తిరుమల పవిత్రతను కాపాడేవిధంగా చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం అనేక కార్య క్రమాలు చేపట్టింది. పనిచేయడంతోపాటు చేసిన పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్‌లు, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించాలి. అందరం కలిసి పనిచేయాలి. నేను అందరికీ అందు బాటులో ఉంటాను. కలిసికట్టుగా పనిచేద్దాం. సీనియ ర్లను గౌరవిస్తాం,కష్టపడి పనిచేసిన వారిని ప్రోత్సహిస్తా మని మంత్రి లోకేష్ అన్నారు.













## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా...

# వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు!



- అభివృద్ధి చేసి చిత్తూరు ప్రజల రుణం తీర్చుకుంటా
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించిన మంత్రి

బంగారుపాళ్యం (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను మంత్రి లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 5ఏళ్లలో చిత్తూరు జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనన్నారు. గత ఏడాది జనవరి 27వ తేదీన కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాల చెంతనుంచి నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన విషయం మీకందరికీ తెలుసు. 11 ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2200 గ్రామాలను స్పృశిస్తూ 3132కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయనివిధంగా 14 అసెంబ్లీ నియోజక వర్గాలను కవర్ చేస్తూ 45రోజులపాటు 577కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆ రోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు. నా పాదయాత్రను అడ్డుకునేందుకు జిఓ.1 విడుదలచేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు... 5కోట్ల మంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదు. పాదయాత్ర సమయంలో ప్రతి 100కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి మైలురాయి వేసి, అధికారంలోకి వచ్చాక నెరవేర్చాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాను. అందులో భాగంగా యువగళం పాదయాత్ర 8వ రోజు (3-2-2023)న బంగారుపాళ్యంలో 100 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడ తొలి మైలురాయిని ఆవిష్కరించాను. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని స్థానికుల చెప్పిన మీదట ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తానని ఆనాడు హామీ ఇచ్చాను. పాదయాత్ర సమయంలో మీరు నాపై చూపిన అభిమానానికి రుణం తీర్చు కోవదానికి ఇప్పుడు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా మీ ముందుకువచ్చాను. బంగారుపాళ్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారు. తరచూ డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లడానికి డబ్బు, సమయం ఖర్చవుతోంది. ప్రైవేట్ డయాలసిస్ సెంటర్లకు వెళ్లి వేలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవడం ఇక్కడి పేదలకు తలకు మించిన భారంగా మారింది. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మీ అందరి ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నాను. ఈ దయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీ బాధితులు వ్యయప్రయాసల కోర్చి దూర ప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది. తమ ఊళ్లోనే ఉచితంగా దయాలసిస్ చేయించుకునే అవకాశం దొరుకుతుంది. యువగళం సందర్భంగా కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై అభిమానాన్ని చూపి, ఈ రోజు రాష్ట్ర ప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



### ప్రజారోగ్యానికి పెద్దపీట: లోకేష్

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం కొత్తగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో మంత్రి లోకేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తదితరులు పాల్గొన్నారు.











### గత స్మృతులను నెమరు వేసుకున్న లోకేష్

యువగళం పాదయాత్ర బంగారు పాళ్యంలో 100కి.మీ. చేరుకున్న సమయం లో తాను ఆవిష్కరించిన శిలాఫలకం దగ్గర లోకేష్ సెల్ఫీ దిగారు. అభిమానులు తనను ఆపిన బంగారుపాళ్యం సర్కిల్లో ఆగి స్థానికు లతో మాట్లాడి పాదయాత్రలో జరిగిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. ఆ రోజున పోలీసులు మైకు లాగేయడంతో అప్పుడు తాను మాట్లాడిన భవనం ముందు కూడా సెల్ఫీ దిగారు.





# అందుబాటులో ఉంటాం, సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రజా ప్రభుత్వం ప్రతిహామీని నిలబెట్టుకుంటుంది, ఇందులో సందేహం లేదు
- పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం నా గుండెల్లో ఉంటాయి
- ఇక్కడి నుంచే యువగళం పాదయాత్ర దండయాత్రగా మారింది
- మిషన్ రాయలసీమతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం
- జగన్ రెడ్డివి ఫేక్ ప్రచారాలు
- ఎన్.కోటూరు ప్రజావేదిక సభలో మంత్రి నారా లోకేష్

బంగారుపాళ్యం(చైతన్యరథం): ప్రజలు మాపై నమ్మకం ఉంచి 164 స్థానాల్లో గెలిపించారని, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం మండలం ఎన్.కోటూరులో శుక్రవారం నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు పరదాలు, బారికేడ్లు పెట్టుకుని తిరిగారు.. ఏనాడూ ప్రజలను కలవలేదన్నారు. సీఎం చంద్రబాబు మాత్రం ప్రజాప్రతినిధులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. 2023 జనవరి 27న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించా. కుప్పం నియోజకవర్గం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. 11 జిల్లాలు, 97 నియోజకవర్గాలు, దాదాపు 2వేల గ్రామాలు, 3132 కి.మీల పాదయాత్ర చేశా. అడుగడుగునా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నా. అవి చూసిన తర్వాతనే చంద్రబాబుతో చర్చించి సూపర్-6 మేనిఫెస్టో హామీలను రూపొందించారు. నేను పాదయాత్ర చేస్తుంటే జగన్ రెడ్డి జీవో నెం.1 తీసుకువచ్చి అడుగడుగునా అడ్డుకున్నారు. రోడ్డుపై మీటింగ్‌లు పెట్టవద్దంటూ జీవో తీసుకువచ్చారు. నన్ను అడుగడుగునా ఇబ్బందిపెట్టారు. స్టూల్ లాక్కున్నారు. మైక్ లాక్కుని కోర్టులో పెట్టారు. ఇప్పటికీ తిరిగివ్వలేదు. కోర్టులో ఉంది. జీవో నెం.1 మడిచిపెట్టుకోవాలని, ఈ యువగళం ఆగదని జగన్ రెడ్డికి ఆనాడే చెప్పానని మంత్రి లోకేష్ అన్నారు.

### బంగారుపాళ్యంలో యువగళం దండయాత్రగా మారింది

బంగారుపాళ్యం వచ్చిన తర్వాత యువగళం దండయాత్రగా మారింది. బంగారుపాళ్యం క్రాస్‌లో ఆనాటి డీఎస్పీ వచ్చి అమరన్నపై దాడి చేశారు. నేను నిలదీస్తే నాపై కేసుపెట్టారు. ఇలా 23 కేసులు నాపై పెట్టారు. తగ్గేదే లేదని ఆనాడే చెప్పా. ఈ రోజు గర్వంగా చెబుతున్నా. అదే బంగారుపాళ్యంలో నిల్చున్నా. ఏ బిల్డింగ్‌పై నుంచి నేను మాట్లాడానో అదే బిల్డింగ్ వద్ద సెల్ఫీలు తీసుకున్నా. బంగారుపాళ్యాన్ని నేను ఎప్పటికీ మర్చిపోను. ఆనాడు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. డయాలసిస్ సెంటర్ కావాలని ప్రజలు కోరితే వంద రోజుల్లో హామీని నిలబెట్టుకున్నా. ఐదు పడకలతో డయాలసిస్ సెంటర్ మన ప్రభుత్వం మీకోసం ఏర్పాటుచేసింది. ఇందుకోసం రూ.3 కోట్లు ఖర్చు చేశాం. 43 ఏళ్ల వ్యక్తి కూడా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ సమస్యపై దృష్టి పెట్టి, పరిష్కారానికి చర్యలు చేపడతాం. నీరు కలుషితం కాకుండా చూస్తాం. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తాం. పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

### జగన్ రెడ్డివి ఫేక్ ప్రచారాలు

విజయవాడకు వచ్చిన వరదల్లో చంద్రబాబు కుర్రోడిలా జేసీబీలు ఎక్కి ప్రజలను ఆదుకున్నారు. జగన్ రెడ్డి మాత్రం తప్పుడు విమర్శలతో ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మెగా డీఎస్సీ ఏర్పాటు చేస్తానని, సంపూర్ణ మద్యపాన నిషేధం అంటూ జగన్ రెడ్డి మాట తప్పారు. రాజారెడ్డి రాజ్యాంగంతో ప్రజలను ఇబ్బంది పెట్టారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పద్ధతి ప్రకారం హామీలు అమలు చేస్తున్నాం. పెన్షన్‌ను రూ.3వేల నుంచి రూ.4వేలు చేశాం. జగన్ రెడ్డి వెయ్యి పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. దివ్యాంగులకు మేం రూ.3వేల నుంచి రూ.6వేల వరకు పెన్షన్ పెంచాం. పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి రూ.15వేలు చేశాం. యువతకు ఉద్యోగాల కల్పన కోసం చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారు. ఇప్పటికే అనేక పరిశ్రమలు తీసుకువచ్చారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణగా ఉన్నారని మంత్రి లోకేష్ అన్నారు.

### మిషన్ రాయలసీమతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

మిషన్ రాయలసీమ ప్రకటించాం. పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు తీసుకువస్తాం. మన ప్రాంతంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేస్తాం. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తాం. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను జగన్ రెడ్డి రద్దు చేశారు. మేం వంద రోజుల్లోనే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామని మంత్రి లోకేష్ చెప్పారు.

### ప్రతి హామీని ప్రజాప్రభుత్వం నిలబెట్టుకుంటాం

ప్రకాశం బ్యారేజీలో పడవలు వదిలి లంక గ్రామాలను ముంచాలని చూశారు. జగన్ రెడ్డి అడుగడుగునా కుట్రలు చేస్తున్నారు. సొంత బాబాయిని చంపి నింద చంద్రబాబుపై వేశారు. పింక్ డైమండ్ పేరుతో మాపై దుష్ప్రచారం చేశారు. తిరుమల లడ్డూలో నాణ్యత లేకుండా చేశారు. నిత్యాన్నదానం నాసిరకంగా చేశారు. చంద్రబాబు వచ్చిన వెంటనే టీటీడీ ప్రక్షాళనకు నడుం బిగించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారు. అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అవినీతిలో భాగంగానే ఇదంతా చేశారు. దేవుడితో పెట్టుకున్నారు. అనుభవిస్తారు. 175 నియోజకవర్గాల్లో 164 స్థానాలు ఎన్డీయేకు అప్పగించారు. బాధ్యతతో వ్యవహరిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా ప్రవర్తించం. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తాం. ప్రతి హామీని మన ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఐదేళ్లలో ఎన్ని కష్టాలు పడ్డామో చూశాం. పద్ధతి ప్రకారం అన్నీ చేస్తున్నాం. నిత్యావసర ధరలు తగ్గిస్తామని మంత్రి లోకేష్ అన్నారు.

### పూతలపట్టు, బంగారుపాళ్యంను అభివృద్ధి చేస్తాం

పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం నా గుండెల్లో ఉంటుంది. నాపైన డీఎస్పీ దాడిచేస్తే, లాఠీ, స్టూల్ లాక్కుంటే ఇక్కడి ప్రజలే అండగా నిలిచారు. జీవో నెం.1 ద్వారా లాఠీఛార్జీ చేయాలని చూశారు. కానిస్టేబుళ్లు కూడా సహాయనిరాకరణ చేశారు. బంగారుపాళ్యం నుంచి పాదయాత్ర దండయాత్రగా మారి విశాఖ వరకు చేరింది. పూతలపట్టు నియోజకవర్గాన్ని, బంగారుపాళ్యాన్ని అభివృద్ధి చేస్తా.

## ప్రశ్నలు-సమాధానాలు

ప్రజావేదిక కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించడంతో పాటు మంత్రి నారా లోకేష్‌ను పలు ప్రశ్నలు అడిగారు. ఆయన సమాధానం చెప్పారు.



**నారా లోకేష్ పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేశారు. ప్రతి వంద కి.మీలకు ఓ హామీ ఇచ్చారు. అందులో భాగంగానే బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రాన్ని వంద రోజుల్లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా అన్ని హామీలు నెరవేరుస్తారా?**

*- వీరరాఘవుల నాయుడు, నదకుప్పం గ్రామం*

**మంత్రి నారా లోకేష్:** డయాలసిస్ సెంటర్ హామీని నెరవేర్చుకున్నాం. ప్రతి హామీని ఇదేవిధంగా నెరవేరుస్తాం. గతంలో డయాలసిస్ సెంటర్ లేనప్పుడు ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు. ఇప్పుడు దానికి ఫుల్ స్టాప్ పెట్టాం.



**ప్రతి ఏటా జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పారు. మొదటి జాబ్ కేలండర్ ఎప్పుడు ఇస్తారు? జగన్ మళ్లీ వస్తాడని పారిశ్రామిక వేత్తలు భయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు జాబ్‌లు సాధ్యమా?**

*- వైష్ణవి, బంగారుపాళ్యం*

**మంత్రి నారా లోకేష్:** చంద్రబాబు చేసిన తొలి ఐదు సంతకాల్లో ఒక సంతకం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పైనే. దానిద్వారా 16,400 పోస్టుల భర్తీ చేసేందుకు తొలి అడుగు వేశాం. జనవరికి జాబ్ కేలండర్ ఇస్తాం. యూనిఫైడ్ పోర్టల్ తీసుకువస్తాం. ఖాళీలన్నీ పద్ధతి ప్రకారం భర్తీ చేస్తాం. చంద్రబాబు అంటే బ్రాండ్. దీంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఏపీకి వస్తున్నారు. టాటా సంస్థ చైర్మన్ చంద్రబాబుతో ముఖాముఖీ కలిశారు. 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తాం. ఎన్నాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్తాం. పొరుగు రాష్ట్రాలవారే ఇక్కడికి వచ్చేలా చేస్తాం. జగన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చాలా నష్టోయాం.



**కాదంబరి జెత్వానీ విషయంలో గత ప్రభుత్వం దారుణంగా వ్యవహరించింది. దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు? ప్రతి మహిళకు భద్రత కల్పించేందుకు ఏం చేస్తారు?**

*- గ్రీష్మ, బంగారుపాళ్యం*

**మంత్రి నారా లోకేష్:** కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ బలోపేతం చేసి మహిళలను గౌరవించేలా చేస్తాం. వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తాం. మహిళల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశాం. తప్పుచేసిన వారిని వదిలిపెట్టం.



**చిత్తూరుకు ఎలాంటి పరిశ్రమలు తీసుకువస్తారు?**

*- వరుణ్, కాకర్లవారిపల్లి, కాణిపాకం*

**మంత్రి నారా లోకేష్:** గతంలో చంద్రబాబు నాయుడు ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో చిత్తూరును దేశం, ప్రపంచంలోనే నెం.1గా రూపుదిద్దుతాం. ఇప్పటికే అనేక మందితో నేను మాట్లాడా. గత ప్రభుత్వ వైఖరి వల్ల కొంత వెనకడుగు వేస్తున్నారు. బతిమిలాడైనా వారిని తీసుకువస్తా. కేంద్రంలో కూడా ప్రధాని మోదీ ఏపీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని చెబుతున్నారు. మోడీ-బాబు జోడీ అభివృద్ధి ట్రైన్‌ను స్పీడ్‌గా పట్టాలెక్కిస్తారు.

చైతన్యరథం

## రాష్ట్రంలోని ప్రభుత్వ బడులను ఐదేళ్లలో

# దేశానికే ఆదర్శంగా దిద్దుతాం

- మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తాం
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- అకనంబట్టు జడ్పీ హైస్కూల్లో ఆకస్మిక తనిఖీలు



పూతలపట్టు(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఐదేళ్లలో అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం అకనంబట్టు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 8,9,10 తరగతి విద్యార్థుల క్లాస్‌రూమ్ లను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడి లోటుపాట్లపై విద్యార్థులను ఆరా తీశారు. కొంత మంది విద్యార్థులు ఇంకా తమకు టెక్స్ట్ బుక్స్ అందలేదని చెప్పడంతో తక్షణమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠ్యాంశాలను ఏ లాంగ్వేజ్‌లో భోదిస్తున్నారని మంత్రి అడగ్గా.. తెలుగు, ఇంగ్లీషు రెండింటిలో చెబుతున్నారని విద్యార్థులు చెప్పారు. స్కూలులో బెంచీలు లేకపోవడంతో నేలపై కూర్చొని చదువుకోవాల్సి వస్తోందని.. విద్యార్థులు చెప్పగా, త్వరలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. టాయిలెట్స్ పరిశుభ్రతపై ఆరా తీయగా, గత మూడు నెలల నుంచి ఇదివరటికంటే మెరుగ్గా ఉన్నాయని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

నేను మీ అన్నలాంటి వాడిని.. ఎలాంటి సమస్య ఉన్నా నాకు చెప్పండి అని మంత్రి విద్యార్థులను కోరారు. ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లను ఉత్తమంగా తీర్చిదిద్ది, దేశంలో ఏపీ మోడల్ అని చెప్పుకునేలా చేస్తామని అన్నారు. యూరప్ వంటి దేశాల్లో మాతృభాషను ప్రోత్సహిస్తున్నారని, మన రాష్ట్రంలో తెలుగు విద్యార్థులు ఇంగ్లీష్‌లో చదువుకోవడానికి కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అయితే ఉన్నత చదువులకు వెళ్లాక ఇంగ్లీష్ అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అన్నీ ఆలోచించి ఈ విషయంపై సముచితమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, టీచర్లతో మంత్రి లోకేష్ సమావేశం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 70 శాతం మాత్రమే ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. పాఠశాలలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చాల్సి ఉందని మంత్రికి టీచర్లు చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లపై ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు పేర్కొన్నారు. నేను ఎవర్నీ తప్పుబట్టడానికి రాలేదు. పారదర్శకమైన విధానాలతో విద్యాప్రమాణాలను మెరుగు పర్చడమే మా లక్ష్యం. గతంలో ఉపాధ్యాయులకు టాయిలెట్స్ బాధ్యత అప్పగించి తీవ్రంగా అవమానించడం బాధాకరం. ఒక్కసారిగా ప్రభుత్వ స్కూళ్లను మార్చడం సాధ్యమయ్యేది కాదు. మౌలిక సదుపాయాలను కల్పించి క్రమేణా విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తాం. వెనుకబడిన విద్యార్థులపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రభుత్వ స్కూళ్లను ఉత్తమంగా తీర్చిదిద్దుదామని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత టీచర్లపై ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 55 శాతం విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్నారని, ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నది 45 శాతం మంది మాత్రమే అని చెప్పారు. గతంలో ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లలో విద్యార్థులు అనవసరమైన కంటెంట్ చూస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయంలో టీచర్లు డేగకన్ను వేసి నిఘా ఉంచాలని సూచించారు. ఇకపై ట్యాబ్స్‌కు బదులుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే కంప్యూటర్ ల్యాబ్స్ అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. హైస్కూల్లోని కొన్ని తరగతి గదులు పెచ్చులూడుతున్నాయని టీచర్లు చెప్పగా, మరమ్మతులు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్కూళ్లలో వాతావరణం తెలుసుకోవడానికే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నానని.. విద్యాశాఖ మంత్రిగా నేర్చుకోవడానికే మీ ముందుకు వచ్చానని చెప్పారు. గతంలో తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఏ నిర్ణయమైనా వెనువెంటనే తీసుకునేవాడినని.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో ముడుపడివున్నందున విద్యాశాఖలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. తరగతి గదుల పరిశీలన అనంతరం విద్యార్థులు, టీచర్లతో లోకేష్ ఫొటోలు దిగారు.















# బంగారుపాళ్యంలో మంత్రి లోకేష్ "ప్రజాదర్బార్"







- ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ







బంగారుపాళ్యం(చైతన్యరథం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం వచ్చిన విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉదయం ఎస్ఎల్‌వి కల్యాణమండపంలో "ప్రజాదర్బార్" నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. అంగన్ వాడీలు 42 రోజుల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాల ఆధారంగా పెండింగ్‌లో ఉన్న జీవో ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అండా లేని తన మనవరాలి ఆలనాపాలనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని బంగారుపాళ్యం మండలం టేకుమందకు చెందిన వడ్డి గోవిందమ్మ కోరారు. జీవో 117 రద్దుతో పాటు సీపీఎస్ పై నిర్ణయం తీసుకోవాలని, డీఎస్సీ 2023 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన స్టాఫ్‌నర్స్ నియామకాల్లో జరిగిన అక్రమాలను సరిదిద్ది న్యాయం చేయాలని రామసముద్రంకు చెందిన ఎస్.దివ్య కోరారు. విద్యాశాఖలో సీఆర్‌ఎమ్‌టీలను రెగ్యులర్ చేయాలని ఏపీ క్లస్టర్ రీసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బరాల గ్రామంలో షాదీమహల్ పెండింగ్ పనులు పూర్తిచేసిన తమకు గత ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదని, పరిశీలించి బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్.జలీల్ బాష కోరారు. తిరుపతిలో హథీరాం బావాజీ అన్యాక్రాంత భూములపై బంజారాల ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు ఏర్పాటుచేయడంతో పాటు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీస్వామి హథీరామ్ బావాజీ పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## యువగళం జ్ఞాపకాలను మరచిపోని యువనేత లోకేష్

### మురుగన్ టీ స్టాల్‌లో చాయ్ తాగి నాటి స్మృతులను నెమరు వేసుకున్న వైనం



చంద్రగిరి(చైతన్యరథం): రాష్ట్ర రాజకీయాల్లో సంచలన ఘట్టాలను నమోదు చేసిన చారిత్రాత్మక యువగళం నాటి అనుభవాలను యువనేత నారా లోకేష్ మర్చిపోలేదు. ఇప్పుడు మంత్రిగా చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన లోకేష్ అనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బంగారుపాళ్యం పర్యటన ముగించుకొని తిరిగి రేణిగుంట ఎయిర్ పోర్టుకు వెళుతున్నప్పుడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. యువగళం పాదయాత్ర సాగే సమయంలో గాదంకి టోల్ గేట్ వద్దకు చేరుకున్నప్పుడు లోకేష్ అక్కడ ఆగి టీ తాగారు. శుక్రవారం నాడు కాన్వాయ్ గాదంకి టోల్గేట్ వద్దకు చేరుకున్నప్పుడు ఈ విషయాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని... మంత్రి లోకేష్‌కు గుర్తుచేశారు. వెంటనే కాన్వాయ్‌ని ఆపిన మంత్రి లోకేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్‌కు చెందిన మురుగన్ టీ స్టాల్‌లోకి వెళ్లారు. కార్యకర్తలతో కలిసి చాయ్ తాగి యువగళం నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. బిజీ షెడ్యూల్లో సైతం దాదాపు అర్ధగంట పాటు అక్కడి కార్యకర్తల కోసం కేటాయించడంతో వారు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.



## రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు సాదర వీడ్కోలు



రేణిగుంట(చైతన్యరథం): చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు శుక్రవారం సాయంత్రం నాయకులు అధికారులు సాదరంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, నగరి, పూతలపట్టు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, భాను ప్రకాష్, మురళీ మోహన్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ నాగభూషణ రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి, ఎస్‌డిసి ప్రోటోకాల్ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ముందుగా మంత్రి విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, శ్రేణులను ఆత్మీయంగా పలకరించి, మీడియాతో మాట్లాడిన అనంతరం తిరుగు ప్రయాణం అయ్యారు.



చైతన్యరథం

## పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

# పేదల ఇళ్లకువెళ్లిన సీఎం చంద్రబాబు



ప్రకాశం జిల్లా/ మద్దిరాలపాడు (చైతన్య రథం): పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. శుక్రవారం మద్దిరాలపాడు వచ్చిన ఆయన గ్రామంలోని పేదల ఇళ్లకు వెళ్లి.. జీవన స్థితిగతులను పరిశీలించి, ఆర్థిక పరిస్థితిపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఖాజావలి, పటాన్ బీబీ సారా దంపతుల ఇంటికి సీఎం వెళ్లారు. మునుపటి టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016-17లో ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో తమకు పక్కా ఇల్లు మంజూరైనదని తెలిపారు. అప్పట్లో రూ.84,850ల బిల్లును ప్రభుత్వం తమకు చెల్లించిందని, తరువాత ప్రభుత్వం మారడంతో బిల్లు పూర్తిస్థాయిలో తమకు రాలేదని వారు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ రూ.65,150లు చెక్కును ఆ కుటుంబ సభ్యులకు అందించారు.

### బిడ్డలకు విద్యాసాయం చేయండి

అల్లుదాసు శ్రీను, రేణుక దంపతుల ఇంటికి కూడా ముఖ్యమంత్రి వెళ్లారు. తమకు సొంత ఇల్లు లేదని, సొంత స్థలం కూడా లేదని ముఖ్యమంత్రికి చెప్పారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని అభ్యర్థించారు. తమ బిడ్డలు ఉన్నత చదువులు చదివేలా సహాయం చేయాలని చంద్రబాబును కోరారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న వారికి ఇళ్లు నిర్మించడానికి అవసరమైన 200 ప్లాట్లు ఉండేలా స్థలం సేకరించాలని అధికారులను ఆదేశించారు.





### శనగపంటలో నష్టపోయాను...

మద్దిరాలపాడు పర్యటనలో భాగంగా తాళ్లూరి జగ్గయ్య (67), పార్వతి దంపతుల ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. కుటుంబం గురించి ఆరా తీయగా తమకు ఐదు ఎకరాల పొలం ఉందని, మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని శనగ, జామాయిల్ సాగుచేస్తున్నానని జగ్గయ్య చెప్పారు. అయితే శనగలో నష్టం వచ్చిందని ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం తనకు వృద్ధాప్య పింఛను వస్తున్నట్లు ముఖ్యమంత్రికి ఆయన చెప్పారు. తనలాంటి రైతులపై భారం పడకుండా ఎరువుల రేట్లు తగ్గించాలని సీఎంను ఆయన కోరారు.

---

## తిరుపతి లడ్డూపై

# నేడు సీఎంకు నివేదిక

- టీటీడీ లడ్డూ తయారీలో నెయ్యి అంశంపై మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష
- దుర్మార్గులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలను, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ పాలనా సమయంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథితోపాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. లడ్డూ తయారీలో



గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై శుక్రవారం సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## వరద బాధితులకు రూ.25 లక్షల విరాళం

### మంత్రి లోకేష్‌కు చెక్కు అందజేత



రేణిగుంట(చైతన్యరథం): రాష్ట్రంలో కురిసిన అధిక వర్షాల కారణంగా నష్టపోయిన విజయవాడ తదితర ప్రాంతాల వరద బాధితుల సహాయార్థం శ్రీకాళహస్తి లోని ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్(జుజూ) కంపెనీ తరఫున ఎండీ సురేష్ ఖండేల్వాల్ 25 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. ఇందుకు సబంధించిన చెక్కును రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కి శుక్రవారం రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి అందచేశారు.

# నెయ్యి నాణ్యతలో రాజీ లేదు

- స్వచ్ఛమైన ఆవు నెయ్యితో స్వామి లడ్డూలు
- టీటీడీ ఈవో జె.శ్యామలరావు స్పష్టం



తిరుమల (చైతన్య రథం): స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతోపాటు, ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల దైవత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

తిరుమల అన్నమయ్య భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఈవో మాట్లాడుతూ, లడ్డూ ప్రసాదంలో నాణ్యత, రుచి ఉండేలా చూడాలని, పవిత్రతను పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నూతనంగా టీటీడీ పరిపాలన బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి లడ్డూల నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టామన్నారు.

గత కొన్నేళ్లుగా లడ్డూల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల ఫిర్యాదులు స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో (లడ్డూ తయారీదారులు) మాట్లాడామని, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్‌ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపిందన్నారు.

టీటీడీకి ఐదుగురు నెయ్యి సరఫరాదారులు ఉన్నారన్నారు. వారి ధరలు రూ. 320 నుండి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపరామ్ డైరీ, వైష్ణవి, పరాగ్ మిల్క్ మరియు ఏఆర్ డెయిరీ అని వివరించారు. ప్రాథమికంగా ఈరేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చా యన్నారు. నాణ్యమైన నెయ్యిని సరఫరా చేయాలని సరఫరాదారులందరినీ కోరినట్లు చెప్పారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపుతామని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్‌లో పెడ తామని హెచ్చరించినట్లు తెలిపారు.

హెచ్చరించిన తర్వాత కూడా ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రఖ్యాత ఎన్‌డిడిబి సిఏఎల్ ఎఫ్ ఆనంద్‌కు పంపిన నమూనాపై ఏస్-విలువ విశ్లేషణ నిర్వహించబడిందన్నారు.

ఇందులో నెయ్యి నాణ్యత ప్రమాణాలు నిర్దేశించిన పరిమా ణంలో లేదని నిర్ధారణ అయిందని తెలిపా రు.ఇందులో సోయా బీన్, పొద్దుతిరుగుడు వంటివి గుర్తించినట్లు చెప్పారు. స్వచ్ఛమైన పాల కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఏస్-విలువ 98.05 మరియు 104.32 మధ్య ఉంటుంది. అయితే పరీక్షించిన నమూనా 23.22 మరియు 116 నుండి గణనీయ వ్యత్యాసాలను చూపిందన్నారు. ఈ నమూనాలు వెజిట బుల్ ఆయిల్ కల్తీని కూడా సూచించాయన్నారు.

టీటీడీకి ల్యాబ్‌లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు లేకపోవడమే నాణ్యత లోపానికి కారణమన్నారు. సరఫరాదారులు ఈ లోపాలను ఆధారం చేసుకొని కల్తీ నెయ్యి సరఫరా చేశారన్నారు. ఇటువంటి కల్తీ నెయ్యి సరఫరాలను గుర్తించి అరికట్ట డానికి నెయ్యి కల్తీ పరీక్ష పరికరాలను విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. నూతన ల్యాబ్‌ను వచ్చే డిసెంబర్ లేదా జనవరి నాటికి అందుబాటులోకి వచ్చే అవ కాశం ఉంది' అని ఈవో వివరించారు.

#### తాత్కాలికంగా గో ఆధారిత ముడి సరుకుల రద్దు

భక్తుల అభిప్రాయాల మేరకు తిరుమల ఆలయంలో శ్రీవారి నైవేద్య అన్న ప్రసాదా లలో వినియోగించే గో ఆధారిత ముడి సరుకులైన నెయ్యి, బెల్లం, బియ్యాలను తాత్కాలికంగా రద్దుచేస్తున్నట్లు టీటీడి ఈఓ తెలిపారు. ఒక నిపుణుల కమిటీని త్వరలో ఏర్పాటుచేసి వారు అందించే నివేదిక మేర కు ఈ ముడి సరుకులను శ్రీవారి నైవేద్య ప్రసాదంలో వినియోగించాలా లేదా పూర్తి గా రద్దుచేయాలని నిర్ణయం తీసుకుంటా మని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి కూడా పాల్గొన్నారు.

# అతిథులకు జ్ఞాపికలుగా రాష్ట్ర కళాకృతులు

- సొంత డబ్బు 60 శాతం వినియోగం
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిర్ణయం
- కుమార్తెతో కలిసి లేపాక్షి ప్రదర్శనశాల సందర్శన

మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశాలకు, వేడుకలకు అతిథుల హోదాలో వచ్చే ప్రముఖులు, ప్రతినిధులను గౌరవించి సత్కరిస్తారు. అదేవిధంగా మన రాష్ట్రం తరఫున ఇతర రాష్ట్రాలకు, దేశ రాజధానికి వెళ్లినప్పుడు మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు ప్రదానం చేస్తారు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇక నుంచి వారికి మన రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళాసంపదకు ప్రాచుర్యం కల్పించడంతో పాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందనేది ఆయన ఆలోచన. ఇందుకు అను గుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. శ్రీకాళహస్తి పెన్ కలంకారీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసిన దశావతారాలు, ధర్మవరం తోలుబొమ్మలు, బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులు, సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు, అరకు కాఫీ, మంగళగిరి శాలువాలు... ఇలా పలు కళాకృతులను పరిశీలించారు. ఎంపిక చేసిన వాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై రాష్ట్ర ప్రభు త్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉండాలని నిర్ణయించారు.





### బడ్జెట్ నుంచి 40 శాతం...
### సొంత ఖర్చు 60 శాతం

అతిథులు గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. అయితే పవన్‌కళ్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకుని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధం చేయాలని తన పేషీ అధికారులను ఆదేశించారు.

### కుమార్తెకు బ్యాగ్, కొయ్య బొమ్మల కొనుగోలు

లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తోపాటు కుమార్తె ఆద్య తిల కించారు. ఆద్య అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. పవన్ కళ్యాణ్‌వాటిని కొనుగోలుచేసి కుమార్తెకు అందజేశారు.







# కూటమిపై విషం.. జగన్‌రెడ్డి అద్భుతం..

## 100 రోజుల పాలనపై 'సాక్షి' ఫేక్ ప్రచారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయింది. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమం తో చంద్రబాబు పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. అదే సందర్భంలో ప్రజలు జగన్‌రెడ్డి విధ్వంసాన్ని తల చుకుని ఛీకొడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నాటి నుంచి సంక్షేమంతోపాటు ప్రజా రంజక పాలన సాగిస్తూనే కొత్త రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అసెంబ్లీ సాక్షిగా నవ్యాంధ్ర రాజధాని గా అమరావతిని ప్రకటించి రాజధాని నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఇదే సందర్భంలో పెట్టుబడులు ఆకర్షించి పరిశ్రమలు వచ్చేలా కృషిచేశారు. అయితే 2019లో తప్పుడు హామీలతో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి తొలి 100 రోజుల్లోనే విధ్వంస పాలనతో తన అభిమతాన్ని చాటుకున్నారు.

### ప్రజావేదిక విధ్వంసం.. అమరావతి నాశనం

పాదయాత్రలో చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లుతూ మభ్యపెట్టిన జగన్‌రెడ్డి గెలిచిన తర్వాతఆయన అరాచకపాలన ఎటువంటిదో తెలుసుకోవడానికి ఎంతో సమయం పట్టలేదు. జగన్‌రెడ్డికి అధికారం కట్టబెట్టి తప్పుచేశామని గ్రహించారు. ఇందుకు కారణాలు లేక పోలేదు. తొలి వందరోజుల్లోనే గత చంద్రబాబు ప్రభు త్వం ప్రజల నుంచి సమస్యలు తెలుసుకునేందుకు నిర్మించిన ప్రజావేదికను కూల్చివేతతో జగన్‌రెడ్డి విధ్వం సపాలనకు తెరలేపాడు. ప్రతీకార రాజకీయాలతో ప్రతి పక్ష నేతలపై ఉక్కుపాదం మోపాడు. అభివృద్ధి పనులు చేయకపోగా రాజధాని నిర్మాణాన్ని అటకెక్కించి అమరా వతి రైతుల ఆశలను చిదిమేసి భూములిచ్చిన రైతులను అపహాస్యం చేశారు. రాజధానిగా అమరావతి పనికి రాదు.. అదొక స్మశానం, భ్రమరావతి అంటూ మూడు ముక్కలాట మొదలుపెట్టారు. వరదాల మధ్య పాలన చేస్తూ చంద్రబాబు ఇంటి నిర్మాణం అక్రమమంటూ కక్ష సాధింపు చర్యలకు దిగారు. ఇక నవరత్నాల్లో తాను ఇచ్చిన హామీలకు గండికొట్టాడు. ఎన్నో ఆశలతో గెలిపించిన ప్రజల ఆశలను వమ్ముచేశాడు.

### సొంత పత్రిక ప్రకటనలకు దోచిపెట్టారు

ఆయన అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నవ రత్నాల్లో ఒకటైన పింఛన్ పెంపును అటకెక్కించాడు. రూ.2 వేల నుంచి రూ.3 వేలు చేస్తామని ప్రకటించిన జగన్ రూ.250 పెంచి రూ.2250 చేసి వృద్ధుల ఆశలపై నీళ్లు చల్లడం అవ్వాతాతలు మరచిపోలేదు. ఇదే సందర్భంలో ఆయన కుటుంబపత్రిక సాక్షిలో చేసింది ఏమీ లేకపోయినా అది చేశాం.. ఇది చేశా మంటూ వందల కోట్లు ప్రకటనలకు తగలేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఒక్క ప్రకటనల రూపం లోనే అడ్డగోలుగా రూ.443 కోట్లు దోచిపెట్టింది. వాలంటీర్లకు సాక్షి పత్రిక కొనుగోలు బడ్జెట్ కేటా యించి మరో రూ.200 కోట్లను దోచిపెట్టారు. అదే సంద ర్భంలో వారి ప్రభుత్వ హయాంలో తొలి 100 రోజులకు అమలు చేసిన హామీలు ఇవేనంటూ అవాస్తవ ప్రకటనలు ప్రచురించుకోవడాన్ని ఎవరూ మరిచిపోలేదు. ప్రచురించినవి సుమారు 35 ఉంటే అందులో జగన్‌రెడ్డి అమలు చేసింది ఒక్కటంటే ఒక్కటీ లేదు.పింఛన్ రూ.3000 చేస్తామని ఏడాదికి రూ.250 చొప్పున పెంచి మడమతిప్పేశారు.

### కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం

గత విధ్వంస పాలనకు చరమగీతం పాడిన ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక సీట్లు గెలిపించి అధికారంలోకి తెచ్చారు. తొలి 100 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలుచేసుకుంటూ ముందుకువెళు తుంది. అంతేకాకుండా గత ప్రభుత్వంలో గాడితప్పిన వ్యవస్థలను సరిదిద్దుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. పింఛన్‌ను పెంచి అమలు చేశారు. మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగుల్లో ఆశలను చిగురింపజేశారు. ఉచిత ఇసుక విధానంతో వినియోగదారులపై భారం పడకుండా చర్యలు తీసుకున్నారు. కేంద్ర బడ్జెట్‌లో అమరావతి, పోలవరం, రాష్ట్రంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపునకు తన వంతు కృషిచేశారు. వరదలతో అతలాకుతలమైన విజయవాడ నగరంలో సహాయక చర్యలను రేయింబవళ్లు పర్యవేక్షించి వేగంగా కోలుకునేలా పనిచేశారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనకు నడుం బిగించారు. ఇలా అన్ని శాఖలను కదిలిస్తూ పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వంలో అవినీతిపై దృష్టిసారించి అక్రమార్కులను జైలుకు పంపుతు న్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 1000 రోజుల పాలనను గుర్తుచేస్తున్నారు. కూటమి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. బురద జల్లడమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వంపై నీలి మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించడం శోచనీయం. ఆయన గత పాలనలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 87 శాతం హామీలు అమలు చేశారంటూ సొంత పత్రికలో ఊదరగొట్టుకుంటూ గొప్పలు ప్రచారం చేసుకోవడాన్ని చూసి ప్రజలు కూడా ఛీకొడుతున్నారు. కూటమి ప్రభుత్వంపై దిక్కుమాలిన రాతలు రాస్తూ ఏమీ చేయట్లే దని విష ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారనుకోవడం పొరపాటే అవుతుంది.

### ప్రజారంజక పాలనతో కూటమి ప్రభుత్వం దూకుడు

జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు చరమగీతం పాడి ఈ ఎన్నికల్లో కూటమికి 164 సీట్ల మెజార్టీని కట్టబెట్టారు. వైఫల్యాలను సరిచేసుకోవాల్సింది పోయి, బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు చూస్తే ఆయన ఏ విధంగా ప్రవర్తిస్తు న్నారో అర్థమవుతోంది. జూలై 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే నిరంతరం ప్రజల కోసమే శ్రమిస్తున్నారు. దాంతో పాటే రాజధాని నిర్మాణం, పోల వరం పూర్తి చేయడం, యువతకు ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 100 విజయాలు పేరిట పోస్టర్‌ను విడుదల చేసింది. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేకనే సీఎం చంద్రబాబుపై వికృ తంగా ప్రచారం చేయిస్తున్న జగన్‌రెడ్డి తన 100 రోజుల పాలన గురించి మాత్రం అద్భుతం అంటూ సొంత పత్రికలో కట్టుకథలు అల్లించుకోవడం ఆయనకే చెల్లు.



- ధూళిపాళ్ల నరేంద్ర,
ఎమ్మెల్యే, పొన్నూరు

# కల్తీ నెయ్యి కేసులో దోషి జగనే..

- కోట్లాది హైందవ భక్తుల వేళ్లన్నీ ఆయనవైపే చూపిస్తున్నాయి
- దానిపై సమాధానం చెప్పకుండా ప్రభుత్వంపై విమర్శలా?
- భక్తుల ఆగ్రహావేశాల నుంచి తప్పించుకోవడానికే విషప్రచారం
- టీటీడీలో అందినంత దోచుకుని కొండపై నిక్రృష్ట కార్యాలా?
- రాష్ట్రంలో కల్తీసారా తెచ్చినట్లు కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారు
- ఆయన హిందువో...క్రైస్తవుడో? ప్రజలకు సమాధానం చెప్పాలి
- ఇప్పటికైనా చేసిన తప్పు ఒప్పుకుంటే దేవుడు క్షమిస్తాడేమో...
- 100 రోజుల చంద్రబాబు పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): వెంకటేశ్వర స్వామిపై జగన్ చేసిన నిక్రృష్ట కార్యానికి హైంద వ భక్తులందరూ భగ్గుమంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో జగన్ రెడ్డి వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. జగన్ పాలనలో టీటీడీ లో అవినీతికి పాల్పడి అందినంత దోచుకు న్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో ప్రపంచవ్యాప్తంగా అందరి వేళ్లూ జగన్ వైపు చూపిస్తుంటే కంగారులో ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబు పాలనపై ధ్వజమెత్తడం ఆయన చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌కు నిదర్శనమన్నారు. జగన్‌ది అవినీతి పరిపాలన, చంద్రబాబుది ధర్మ పాలన.. నీ పాలనలో అష్టకష్టాలు, చంద్రబాబు వందరోజుల పాలనతో ప్రజల్లో ఆత్మ విశ్వాసం కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబుది డైవర్షన్ పాలిటిక్స్ అని జగన్ నోటి కొచ్చినట్లు మాట్లాడటం సబబుకాదని మండిపడ్డారు.

### 100 రోజుల పాలనలో ఏం చేశావ్?

వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే బతికి బట్టకట్ట లేరనే విషయం జగన్‌కు కూడా బాగా తెలుసు. తిరుపతి లడ్డూలలో వాడే నెయ్యి కల్తీపై సమాధానం చెప్పకుండా చంద్రబాబు పాలన సరిగా లేదనడం అర్థం లేని మాట. దొంగే దొంగ, దొంగ అని అరిచినట్లుంది. మీ వందరోజుల పరిపాలన, మా వందరోజుల పరిపాలనపై సవాల్ విసురుతున్నాను బహిరంగ చర్చకు రాగలరా జగన్ అని సవాల్ విసిరారు. జెత్వానీ కేసులో ఐపీఎస్‌లపై చర్యలు తీసుకుంటే దీన్ని డైవర్ట్ చేయడానికనడం అవివేకం. ఎస్ఐ ఛేదించాల్సిన జెత్వానీ కేసును డీజీ ఇన్వెస్టిగేషన్‌కు... అదీ విమానంలో వెళ్లడాన్ని మీరు సమర్థిస్తారా జగన్?ప్రపంచమే పొగిడిన రామోజీ రావు వంటి వ్యక్తిని మీరు కించపరుస్తారా?డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య విధానానికి ఆ పేరు తీసేసి జగన్ ఉగ్రవాది అనిపించుకున్నారు. మీ మొదటి 100 రోజుల పాలనలో కేవలం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప ఏమీ చేయలేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మొదటి రోజునే వెయ్యి రూపాయలు పెంచి పాత బకాయితో సహా ఇచ్చిన ఘనత దక్కించుకున్నారు. వృద్ధుల కళ్లల్లో ఆనందం నింపారని ప్రశంసించారు.

### జగన్ ఏ మతస్తుడో ధైర్యంగా చెప్పగలరా?

బమిడిపల్లిలో అక్రమంగా బాక్సైట్ మాఫియా నడిపిన వై.వి.సుబ్బారెడ్డిని విశిష్టమైన భక్తిపరుడని జగన్ పేర్కొనడం విడ్డూరంగా ఉంది. టీటీడీలో కరుణాకర్ రెడ్డి అనే నాస్తికుడిని ఛైర్మన్‌గా పెట్టడం విడ్డూరం. ఆయన ఏ రకంగా విశిష్ట వ్యక్తో జగన్ హైందవ భక్తులకు చెప్పాలి. చంద్రబాబు సెక్యులర్ హిందువు. ఈయన తాను హిందువునని ధైర్యంగా చెప్ప గలరు. జగన్ తాను ఏ మతస్తుడో ధైర్యంగా చెప్పగలరా? అని ప్రశ్నించారు. టీటీడీ ఈవోగా చేసిన ధర్మారెడ్డి కూడా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం ఆయనపై ముందుగానే జాగ్రత్త పడాలని సూచించారు. అమెరికాలోని శ్వేత సౌధానికి ధీటైన బెంగుళూరులోని జగన్ ప్యాలెస్‌ను చూసుకునే వ్యక్తికి టీటీడీ బాధ్యతలు అప్పగించడం ఏ విధంగా విశిష్ట వ్యక్తి అవుతాడో చెప్ప గలరా? అని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి కుంభకోణంలో స్వామి ఆగ్రహానికి గురవుతున్నానని భయపడి నేడు జగన్ హడావిడిగా ప్రెస్‌మీట్ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో కల్తీ సారా తెచ్చినట్లు కల్తీ నెయ్యితో తిరుపతి లడ్డూలు చేసి తిరుపతి పవిత్రతను అభాసుపాలు చేశారు. కల్తీ నెయ్యి కేసులో దోషి జగనే కనుక కోట్లాది హైందవ భక్తుల వేళ్లన్నీ ఆయన వైపే చూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

### భక్తుల ఆగ్రహావేశాల నుంచి తప్పించుకోవడానికే...

శుక్రవారం జగన్ పెట్టిన ప్రెస్ మీట్‌లో బాగా దెబ్బలు తిన్న మనిషిలా సింక్ అయి ఉన్నాడు. నేషనల్ మీడియాకు వంగి వంగి దండాలు పెట్టడంతో ఆయన ఎంతటి వివేకంతుడో అర్థమవుతోంది. జగన్‌ను నమ్మి రాష్ట్రాన్ని చేతుల్లో పెడితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైందవులందరూ భగ్గుమనేలా చేశారు. జగన్ హయాంలో లడ్డూల తయారీకి సరఫరా చేసిన నెయ్యి హైందవ భక్తుల గుండెల్లో మంట రేపింది. వారి ఆగ్రహావేశాల నుంచి తప్పిం చుకోవడానికి చంద్రబాబుపై ఎదురుదాడికి దిగారు. ఆయన వందరోజుల పరిపాలనను విమర్శించే అర్హత జగన్‌కు లేదు. టీటీడీ మీద జగన్ ఐదేళ్ల పాలనలో శీతకన్ను చూపారు. అలనాటి ఎన్టీఆర్‌కు తిరుపతిని వాటికన్ సిటీకి ధీటుగా చేసే ఆలోచన ఉండేది. గతంలో చంద్రబాబు హయాంలో టీటీడీలో పనిచేసే వారిని అలెర్ట్ చేసేవారు. జగన్ వచ్చాక వెంకటేశ్వరస్వామి వారిని అడుగడుగునా కించపరిచే రీతిలో వ్యవహరించారు. వరద సహాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైంది అందుకే డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని జగన్ వ్యాఖ్యానించడం ఆయన అవివేకమన్నారు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ నడపాల్సిన అవసరం లేదని మండిపడ్డారు.

### భక్తులు ఏం చేస్తారో ముందు ముందు తెలుస్తుంది

జగన్ ప్రభుత్వంలో తెప్పించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని చెబితే సిగ్గుపడాలి. ఒక పేరుగాంచిన ల్యాబ్ ఇచ్చిన రిపోర్టును చూసి జగన్ గజగజ వణికి పోతున్నాడు. జెత్వానీ కేసులో ఐపీఎస్‌లను సస్పెండ్ చేస్తే రాష్ట్ర మహిళలందరూ సంతోషపడ్డారు. ఇదంతా టీడీపీ ప్రభుత్వ ఘనత. పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు పెడతామన్నాం., పెట్టాం. త్వరలో హైందవ భక్తులు మీకు ఏం చేయబోతున్నారో ఎదురు చూడాలి. ప్రజలు చంద్రబాబును హత్తుకునే పాలిటిక్స్ చేస్తే వైసీపీ వారు డైవర్షన్ పాలిటిక్స్ అంటారా? పోలవరం నిర్మాణానికి రూ.12,500 కోట్ల డబ్బు కేంద్రం నుంచి రాబోతోంది. పనులు కొనసాగిం చబోతున్నారు. వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉండి ఉంటే పోలవరం పూర్తయి ఉండేది. లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేది. ఉత్తరాంధ్ర ఏజెన్సీలోని భమిడిపల్లిలో అక్రమంగా ఎన్‌జీటీ రిపోర్టుకు వ్యతిరేకంగా ల్యాటరైట్ పేరుతో బాక్సైట్ మాఫియా చేసిన వ్యక్తిని విశిష్ట వ్యక్తి అనడం వింతగా ఉంది.

### తప్పు చేశాడని ఆయన ముఖ కవళికల్లోనే తెలుస్తుంది

బొట్టు పెట్టుకున్నంత మాత్రాన హైందవుడు కాడు. హిందూయిజాన్ని అవలంబించిన వాడే హిందువు అవుతాడు. ఈ విషయాలను జగన్ తెలుసుకోవాలి. జగన్ హిందువో, క్రైస్తవుడో గుండెమీద చేయివేసుకుని చెప్ప గలరా? జగన్, ధర్మారెడ్డి,రోజా, పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి చేసిన ఓ పెద్ద కుంభకోణాన్ని బయట పెడతాను. డాలర్ల కుంభకోణంతో సంబంధం ఉన్న ధర్మారెడ్డిని విశిష్ట వ్యక్తితో పోల్చడమేమిటి? అరబిందో గ్రూప్ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి దొంగ సారా కేసులో అరెస్టు అయి అప్రూవర్‌గా మారిన వ్యక్తి విశిష్ట వ్యక్తి ఎలా అవుతాడు? జగన్ తప్పు చేశాడని ప్రెస్ మీట్‌లో అతని ముఖ కవళికలే చెబుతున్నాయి. చావు తప్పి కళ్లు లొట్ట బోయిన వాడిలా కనబడ్డాడు.జగన్‌పాలనలో కల్తీ సారా తాగి అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆ బ్రాండ్లన్నీ తీసేసి నేడు కొత్త పాలసీని తీసుకొస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. మద్య నిషేధాన్ని పూర్తిగా అమలు చేయలేం కనుక తక్కువధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాం. అమరావతి నిర్మాణం బ్రహ్మాండంగా జరగబోతోంది. దేశ విదేశీ యాత్రికులను ఆకర్షించే రీతిలో నిర్మాణం కానుంది.

### లడ్డూల తయారీపై వీడియో తీయించి నమ్మకం కలిగించాలి

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏం జరగబోతోంది అని అందరూ ఆందోళనతో ఉన్నారు. స్వచ్ఛమైన నెయ్యి వాడుతున్నట్లుగా చూపాలి. భక్తులు అభద్రతా భావానికి లోను కావద్దని ఒక వీడియో తీసి భక్తులకు చూపాలని మేం కోరుతున్నాం. చంద్రబాబు లాంటి వ్యక్తి కామెంట్ చేశాక ఎవరైనా నమ్ముతారు. ఎందుకంటే ఆయన ప్రజల నమ్మకానికి నిలు వెత్తు నిదర్శనం. వైసీపీ హయాంలో తెలిసో తెలియకో తప్పు జరిగింది. భక్తుల మనోభా వాలు దెబ్బతిన్నాయి. అదృష్టం కొద్దీ చంద్రబాబు రావడం వల్ల స్వచ్ఛమైన నెయ్యితోటి బ్రహ్మాండంగా మంచి లడ్డూలు తయారవుతున్నాయని వైసీపీ నాయకులు, జగన్ ప్రజలకు చెబితే వారికే మంచిది. అప్పుడైనా దేవుడు క్షమిస్తాడేమో ఆలోచించాలి. చంద్రబాబు పరిపా లనకు జగన్ ఏనాడు సాటి రారని నిర్ద్వంద్వంగా తేల్చి చెప్పారు.

## వరద బాధితులకు రూ.15 లక్షల విరాళం

### సీఎం చంద్రబాబుకు అందజేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి




అమరావతి(చైతన్యరథం): వరద బాధితుల కోసం కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.15 లక్షల విరాళం అందించారు. నియోజకవర్గ నేతలు, కార్యకర్తల భాగస్వామ్యంతో రూ.15 లక్షలకు సంబంధించిన చెక్కును సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని, పార్టీ శ్రేణులను సీఎం అభినందించారు.

## చేతివృత్తులను ప్రోత్సహించేందుకు పీఎం విశ్వకర్మ

- నైపుణ్య శిక్షణ అనంతరం రూ.లక్ష రుణ సౌకర్యం
- భారతీయ సంస్కృతిలో హస్తకళలు ఒక భాగం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- ప్రధాని కార్యక్రమం వర్చువల్ విధానంలో వీక్షణ

రాజమండ్రి(చైతన్యరథం): మన భారతీయ సంస్కృతితో ముడిపడి ఉన్న హస్త కళలను కాపాడుకుంటూ వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ప్రోత్సాహాన్ని అందించే దిశగా పీఎం విశ్వకర్మ అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గు బాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మహారాష్ట్ర వార్దాలోని స్వాలంబి గ్రౌండ్ నుంచి పాల్గొన్నారు. ఏపీ నుంచి జిల్లాస్థాయి కార్యక్రమం స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపం నుంచి వర్చువల్ విధానంలో వీక్షించారు. ముఖ్యఅతిథులుగా పురందేశ్వరితో పాటు కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో పురందేశ్వరి మాట్లాడుతూ ఆధునిక ఉపకరణాల్లో నైపుణ్యత, అభివృద్ధికి మార్గసూచికని, నైపుణ్యంతోనే దేశం నవనిర్మాణ దిశగా సాధ్యమవుతుందన్నారు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా రూ .500 ఉపకార వేతనం, శిక్షణ పూర్తయిన తర్వాత రూ.15 వేల కిట్స్ అందించడంతో పాటు బ్యాంకుల ద్వారా రూ.లక్ష రుణ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో 13 హస్తకళలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి.వి.ప్రసాద్, యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, ఎస్‌బీఐ ఆర్ఎం శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ జేడీ శాంతి, శ్రీ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మునునూరి సునీల్, డీఎస్‌డీవో కొండలరావు, ఓబీసీ సతీష్, రేలంగి శ్రీదేవి, విశ్వకర్మ ప్రోగ్రాం ఆర్గనైజర్ సత్యసాయి, డీఆర్‌డీఏ పీడీ ఎన్.వి.వి.ఎస్.మూర్తి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అక్కినేనిని స్మరించుకోవడం గర్వకారణం

**- నందమూరి బాలకృష్ణ**

అమరావతి(చైతన్యరథం): తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గర్వకారణం అని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన పాత్రలు, తెలుగు సినిమాకు అక్కినేని చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన కృషి, కీర్తి, స్ఫూర్తి ప్రతి నటుడికి మార్గదర్శకం. ఈ శతజయంతి సందర్భంగా, తెలుగు సినీరంగానికి ఆయన అందించిన అపారమైన సేవలకు మనమందరం శిరసు వంచి కృతజ్ఞతలు తెలుపుదాం. నాటకరంగం నుండి చిత్రరంగం వరకు, ఆయన చేసిన ప్రయాణం ప్రతి ఒక్కరికి ప్రేరణ. ఈ రోజు, ఆయనకు మనమందరం నివాళి అర్పిస్తూ, ఆయన నటన, కృషి, పట్టుదలతో సాధించిన విజయాలను స్మరించుకుందామని బాలకృష్ణ పేర్కొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ నిర్వాకం...
# రూ.50 లక్షలు స్వాహా

- లోన్‌కు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి పేరుపై లోన్
- ఎస్పీ కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు
- నిందితుడికే సహకరిస్తున్నారని బాధితుడి ఆవేదన
- న్యాయం చేయాలని టీడీపీ కార్యాలయంలో వినతిపత్రం



మంగళగిరి(చైతన్యరథం): బ్యాంకులో తనకున్న రెండు షాపుల కాగితాలను పెట్టి లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి లోన్ మంజూరు చేయకపోగా బ్యాంకు మేనేజరే ఆ కాగితాలను పెట్టుకుని రూ.50 లక్షలు స్వాహా చేసిన ఘటన తణుకులో చోటుచేసుకుంది.బాధితుడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో న్యాయం చేయాలని నేతల ముందు రాజమండ్రికి చెందిన కె.భగవత్‌రావు గోడు వెళ్ల బోసుకున్నాడు. తణుకులో తనకున్న రెండు షాపుల కాగితాలను బ్యాంకులో పెట్టి లోన్‌కు దరఖాస్తు చేయగాలోన్ ఇవ్వలేదన్నారు. బ్యాంక్ మేనేజరే తన షాపుల మీద రూ.50లక్షల డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. బ్యాంకు మేనేజర్‌ను నిలదీసి కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అయనపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రులు కె.ఎస్.జవహర్,నెట్టెం రఘురామ్‌లకు వినతిపత్రం ఇచ్చారు. వినతిని స్వీకరించిన నేతలు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు.

### కిడ్నీలు పాడయ్యాయి..
### ఆపరేషన్‌కు సాయమందించండి

తన రెండు కిడ్నీలు పాడయ్యాయని..ఆపరేషన్, ప్రాథమిక పరీక్షలకు కూడా డబ్బు లేదని దయచేసి ఆదుకుని తన ప్రాణాలు నిలబెట్టాలని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన రాయల మహేష్ వినతిపత్రం అందజేశారు. తాను ఏ పని చేయలేనని..డయాలసిస్ మీదే గత మూడేళ్లుగా జీవిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని.. కుటుంబపోషణ కూడా భారంగా మారిందని వివ రించాడు. తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని..ఆపరేషన్‌కు రూ.17 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని చెప్పారని గోడు వెళ్లబోసుకున్నాడు.

### భూమి కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారు

తన భర్త చనిపోవడంతో తనకు రావాల్సిన భూమిని కొట్టేసేందుకు కుట్ర చేస్తూ తన మరిది, తన చిన్న మామయ్య కుటుంబసభ్యులు చంపేస్తామని బెదిరిస్తున్నారని విజయవాడ మాచవరానికి చెందిన ఆగిరేకుల విజయనిర్మల గ్రీవెన్స్‌లో నేతలను కలిసి విన్నవించుకున్నారు. తనకు తన పిల్లలకు వారి నుంచి ప్రాణహాని ఉందని.. అందుకే వారికి దూరంగా సొంత ఇంటిని విడిచిపెట్టి అద్దె ఇంట్లో ఉంటున్నామని వివరించింది. భూమికి సంబంధించి అసలు డాక్యుమెంట్లను పరిశీలించి భూమిని తమకు అప్పగించి బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఆమె సమస్య విన్న నేతలు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించాలని సూచించారు.

### ఆంధ్రా యూనివర్సిటీలో అవినీతి కంపు

ఆంధ్రా యూనివర్సిటీ ఎగ్జామ్స్ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికట్టి తన కుమారుడికి న్యాయం చేయాలని డి.వెంకట సూర్యనారాయణ వేడుకున్నారు. యూనివర్సిటీ తరపున పరీక్షలు రాసిన విద్యార్థుల ఫలితాలు చూపించడం లేదని.. అక్కడికి వెళ్లి అడిగితే పట్టించుకోవడం లేదని తెలిపారు. ఫలితాలు చూపించకపోవడంతో అనేక మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో అనేక అవకతవకల వలనే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని ఫిర్యాదు చేశారు.

- ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం వావిలాల పంచాయతీ రాజుగూడెం గ్రామ కాపురస్తుడైన కంచిపోగు ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో గత మూడు నెలలుగా తాగునీటి మోటారు పనిచేయకపోవడంతో తాగునీటికి ఇబ్బందిగా ఉందని తెలిపాడు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని అలాగే గ్రామంలో ఉన్న పశువైద్యశాల శిధిలావస్థకు చేరి పెచ్చులు ఊడుతుందని చెప్పారు. దాంతో ఊరికి చివర ఉన్న రెవెన్యూ భవనంలో పశువైద్యశాలను ఏర్పాటు చేశారని.. దాంతో రైతులు ఇబ్బందుల పడుతున్నా రన్నారు. తమకు తాగునీటి సమస్య, పశువైద్యశాల సమస్యను పరిష్కరించాలని వేడుకు న్నాడు.

- ఏలూరు జిల్లా ముసునూరు మండలానికి చెందిన పల్లెపాము సూర్య సమస్యను వివరిస్తూ తాను 2021లో మండల తహసీల్దార్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా అందులో పాల్గొని ఉత్తీర్ణత సాధించానని తెలిపారు. కానీ కలెక్టర్ నుంచి ఉత్తర్వులు రావడం ఆలస్యం కావడంతో మండల విస్తరణ అధికారి తనను జాయిన్ చేసుకోవడం లేదని.. దయఉంచి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

- తన భర్త 10 సంవత్సరాలుగా శంకవరం గ్రామంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తూ కరోనా సమయంలో మరణించారని, తన భర్తకు రావాల్సిన బెనిఫిట్స్ ఇప్పించి ఆదుకోవా లని కాకినాడ జిల్లా శంకవరం మండలం శంకవరానికి చెందిన చవల సత్యవతి వేడుకుంది.

### శ్రీశైలం సత్రంలో అసాంఘిక కార్యక్రమాలు

శ్రీశైలం శ్రీశ్రీశ్రీ పురూరవ వంశ ముదిరాజ్ నిత్యాన్నదాన సత్రంలో బెస్త సామాజిక కులానికి చెందిన గువ్వల గంగాధరం అక్రమంగా చొరబడివారి అనుచరులతో ముదిరాజ్ సత్రాన్ని చేతుల్లోకి తీసుకుని అధిక ధరలకు రూమ్‌లు ఇస్తున్నాడని సత్రం ఉపాధ్యక్షులు గూడల వెంకటాచలం ముదిరాజు ఫిర్యాదు చేశారు. అనుచరులతో నిత్యం మద్యం, సేవిస్తూ.. మాంసం తింటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడు తున్నాడని వివరించాడు. సత్రంలో లెక్కలు లేకుండా డబ్బులు వసూలు చేస్తూ పంచుకుంటున్నా రని, దీనిపై శ్రీశైలం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదుచేసినా పట్టించుకోవడం లేదని వివరించారు. ముదిరాజ్ భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్న వారిని సత్రం నుంచి బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

### ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలి

తన భర్త టీడీపీ కార్యకర్త అని.. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబం రోడ్డున పడిందని నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఎ.ఎస్.పేట మండలానికి చెందిన నారే అనిత ఆవేదన వ్యక్తం చేసింది. పిల్లలు చదువుకుంటున్నారని.. వారి కుటుంబ పోషణకు తనకు ఏదైనా చిన్న ఉద్యోగం ఇప్పించి సాయం చేయాలని అభ్యర్థించింది.

- తన కొడుకు విదేశాల్లో చదవడానికి వెళ్లినా విదేశీ విద్య కానుక ఇంకా రాలేదని గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన పోతకమూరి శ్రీనివాసరావు విన్నవించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని.. ఆ డబ్బులు త్వరగా ఇప్పించి ఆదుకోవాలని అభ్యర్థించారు.

- గత 80 ఏళ్లుగా వెళుతున్న దారిలో తమను పొలంలోకి వెళ్లకుండా తాళ్లపల్లి చిన్న గురవయ్య, పెద్ద గురవయ్య కుమారులు అడ్డుకుంటున్నారని ప్రకాశం జిల్లా కొనకనమిట్ల గ్రామానికి చెందిన ధర్మరాజుల ముసలయ్య వాపోయాడు. దారికి కంచె వేసి ఇబ్బంది పెడు తున్నారని.. అటుగా వెళితే బూతులు తిడుతున్నారని..అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించు కోవడం లేదని.. న్యాయం చేయాలని వేడుకున్నారు.





# కట్టుకథలు చెప్పడం జగన్‌రెడ్డికే తెలుసు

- లడ్డూలలో జంతువుల అవశేషాలు నిజమని తేలింది
- వాస్తవాలు బట్టబయలైనా ఆయన తీరులో మార్పులేదు
- హిందువుల మనోభావాలతో ఆడుకోవడం దుర్మార్గం
- ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని ఉరితీసినా తప్పుకాదు
- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ధ్వజం



అమరావతి(చైతన్యరథం): ల్యాబ్‌లో సాక్ష్యాధారాలతో సహా నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారన్న విషయం బట్టబయలైనా జగన్ తీరులో మార్పు రాలేదని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూలలో జంతువుల కొవ్వు కట్టుకథ అని జగన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ల్యాబ్ నివేదికలు కట్టుకథలా? జంతువుల అవశేషాలు కట్టుకథలా? చేపనూనె, పందికొవ్వు ఉండడం కట్టుకథా? కట్టుకథలు చెప్పడం ఒక్క జగన్‌రెడ్డికే చెల్లింది..సొంత బాబాయ్ హత్య కేసులో కట్టుకథలు చెప్పింది జగన్ రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. పాపాలను కడిగేవాడు, కోరిన కోర్కెలు తీర్చేవాడు తిరుమల తిరుపతిపై కొలువుదీరిన శ్రీనివాసుడిని ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో రోజుకు 40 వేల మంది పైనే దర్శించుకుంటారన్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి లడ్డూ ప్రసాదం తీసు కుని పూజ చేసి ఇళ్ల దగ్గర, సన్నిహితులకు పంచుతారని గుర్తు చేశారు. హిందువులు గోమాతను దేవతగా కొలుస్తారు.. దేవుడితో సమానమైన గోమాంసం నూనెను లడ్డూలో వాడడం దుర్మార్గం, అత్యంత పాపమని మండిపడ్డారు. తిరుమల తిరుపతి లడ్డూలో వాడే నెయ్యి కల్తీ చేయడం కంటే మరొక పాపం ఉండదని.. ఈ పాపం జగన్‌రెడ్డికు చుట్టు కుంటుందని ధ్వజమెత్తారు. హిందుత్వాన్ని నమ్మనివాళ్లు, హిందువులు కాని వాళ్లు అయిన వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలను జగన్ టీటీడీ చైర్మన్‌లుగా చేశాడు. వెంకటే శ్వరస్వామి ఓ నల్లరాయి అని, ఏడుకొండలు ఎందుకు.. ఐదు కొండలు చాలు అని చెప్పి ఒక జీవోను వైసీపీ ప్రభుత్వం తెచ్చింది. 1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటీష్ వాళ్లు వాడే బుల్లెట్లకు గోమాంసం ఉందని తెలిసి వారిపై తిరుగుబాటు మొదలైంది. నేడు వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో గోమాంసం ఆనవాళ్లు, చేపనూనె ఉంది అంటే ఏం అనుకోవాలి? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలకు వైసీపీ ప్రభు త్వం ఎటువంటి గౌరవం, విలువ ఇవ్వలేదు. శ్రీశైలం లడ్డూలో చికెన్ ఎముక వైసీపీ పాల నలో కనిపించిందని నేను చెబితే ఎవరూ పట్టించుకోలేదన్నారు. దేవాలయాలు ఇంకా ఎందుకున్నాయి? మన దేవుళ్లు ఎందుకు ఉన్నారు? అని నాకు అనిపిస్తోంది. తిరుమల లడ్డూను కల్తీ చేసిన వారికి ఉరితీసినా తప్పుకాదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు వారికి కఠిన శిక్ష వేస్తారని ఆశిస్తున్నాను. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుపతి లడ్డూ నాణ్యత ఎలా ఉందో తెలుసుకోవడానికి ల్యాబ్ టెస్టుకు పంపారంటే చంద్రబాబు చిత్తశుద్ధిని మనం అర్థం చేసుకోవచ్చు. ఇంతకంటే మంచి ప్రభుత్వం ఉంటుందా? ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డూను కల్తీ చేసిన వైసీపీ దుర్మార్గులకు కఠిన శిక్ష పడాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# పేదోళ్లకు పెద్దన్న.. కదిలొచ్చెను చంద్రన్న






















# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా 100 రోజుల పాలన

- "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం(చైతన్యరథం): ఒకవైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి లక్ష్యంగా గత 100 రోజుల్లోనే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక విజయాలు సాధించిందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు అన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేస్తూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం రాజపురం గ్రామంలో శుక్రవారం చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎంఎల్ఏ బెందాళం అశోక్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా జిల్లా కలెక్టర్‌తో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పున:ప్రారంభం, పెన్షన్ రూ.4 వేలకు పెంపు, పోలవరం ప్రాజెక్ట్, భోగాపురం ఎయిర్ పోర్ట్, మూలపేట పోర్ట్ పనుల్లో వేగం పుంజుకోవడం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు సాధించడం, తదితర అంశాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందడుగు వేస్తామన్నారు. ప్రజలందరికీ మరింత మేలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

- ప్రజల మనోభావాలతో వైసీపీ పాలకుల చెలగాటం
- ఆలయాల రక్షణపై జాతీయస్థాయి విధానం అవసరం
- సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి
- శ్రీవారి లడ్డూ వివాదంపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్



అమరావతి(చైతన్యరథం): దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాయన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువ ఉంటుందన్న ఆయన.. తక్కువ ధరకు వస్తుందని ఎలా కొంటారని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని.. ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని చాలా మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫిర్యాదులు వస్తున్నా.. టీటీడీ గత చైర్మన్, ఈవో పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రతను దెబ్బతీశారని మండిపడ్డారు. ప్రజల మనోభావాలతో చెలగాటమాడితే సహించబోమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టీటీడీలో ప్రక్షాళన చేపట్టామని పవన్ తెలిపారు

సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి

హిందువులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం విచారకరమని పేర్కొన్న పవన్ కళ్యాణ్.. అందుకు కారణం అయిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్విట్టర్‌లో ఓ హిందూ సంస్థ ట్వీట్‌కు పవన్ కళ్యాణ్ బదులిచ్చారు. వైసీపీ హయాంలో పని చేసిన టీటీడీ బోర్డు ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. వాటిని త్వరలోనే నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. శ్రీవారి ప్రసాదం కలుషితం చేయడం విచారకరమని, ఇది హిందువుల మనోభావాలను గాయపరిచిందని పవన్ పేర్కొన్నారు. బాధ్యులు ఎవరైనా ఉపేక్షించేది లేదని.. ఎంతటి వారున్నా సాధ్యమైనంత తొందరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. ఇక, హిందూ ఆలయాలకు సంబంధించి సమస్యలను పరిశీలించేందుకు జాతీయ స్థాయిలో సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మం అపవిత్రం కాకుండా ఉండేలా మత పెద్దలు, విధాన నిర్ణేతలు ముందుకు రావాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఆలయాల రక్షణపై మతాధిపతులు, న్యాయనిపుణులు, అన్ని వర్గాల ప్రతినిధులతో జాతీయ స్థాయిలో చర్చ జరగాలన్నారు. ఆల యాలపై జాతీయ స్థాయి విధానం అవసరమని అభిప్రాయపడ్డారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం అందరి మనోభావాలనూ దెబ్బతీసిందని పవన్ పేర్కొన్నారు.

# పీఎం విశ్వకర్మ పథకం ఒక వరం

- చేతివృత్తులవారు సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి సత్యకుమార్ యాదవ్



తిరుపతి (చైతన్యరథం): ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కుల వృత్తులు చేసుకునే వారికి ఒక గొప్ప వరం అని దానిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన నేపథ్యంలో మహారాష్ట్రలోని వార్ధా పట్టణం నుండి దేశ ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో అన్ని రాష్ట్రాలలోని పలు జిల్లాలతో అనుసంధానమై సందేశాన్ని వినిపించారు. ఇందుకోసం ఎంఎస్ఎంఈ, న్యాక్, నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశ్వ కర్మ పథకం మొదటి వార్షికోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా మనందరికీ సందేశం ఇవ్వడానికి ప్రధానమంత్రి వర్చువల్‌గా పాల్గొన్నారన్నారు. ఈ కారక్రమానికి విచ్చేసిన చేతివృత్తుల సోదర సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. దేవుడు ప్రాణం పోసి మనిషిని సృష్టిస్తే.. చేతివృత్తుల కళాకారులు ఎంతో నైపుణ్యంతో జీవకళ ఉట్టిపడేలా అద్భుతమైన కళాఖండాల్ని తయారు చేసే సృష్టికర్తలు అన్నారు. భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలో చేతి వృత్తుల మీద ఆధారపడిన లక్షల మందికి అండగా నిలిచే ప్రయత్నం చేశారన్నారు. గ్రామాల సాధికారతకి చేతివృత్తుల వాళ్లే ప్రధానం అన్నారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం, మన ఘనమైన వారసత్వ సంపదను పరిరక్షించుకోవడం కోసం, వారికి భరోసా ఇచ్చి అండగా నిలబడేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. అద్భుతమైన చెక్కబొమ్మలు, రాతి విగ్రహాలు, ఇత్తడి, ఇనుము విగ్రహాలు, తదితరాలు తయారుచేసే 18 రకాల చేతి వృత్తుల లబ్ధిదారులను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఆర్థికంగా తోడ్పాటు అందించి, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అనుసంధానం చేస్తున్నామని తెలిపారు.

తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో చేతివృత్తులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయంగా ఐదు శాతం వడ్డీకి రెండు లక్షల రూపాయలు ఇవ్వడం చాలా సంతోషకర విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ, నైపుణ్యశిక్షణ పొందిన అభ్యర్థులకి మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. మరియు యూనియన్ బ్యాంకు ఎల్డీఎం ద్వారా, నైపుణ్య శిక్షణ పూర్తయిన 1392 మందికి రుణ పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

# ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాకి సొమ్ము

- అక్టోబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు
- రైతు పండించిన ప్రతి గింజా కొనే విధంగా ప్రణాళికలు
- ధాన్యం అమ్మకం, మిల్లుల ఎంపికలో రైతుకే స్వేచ్ఛ
- ప్రతి అడుగులో పారదర్శకత, ప్రతి రైతుకీ భరోసా
- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి(చైతన్యరథం): రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు వారి ఖాతాలకు సొమ్ము జమ చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అందుకోసం పూర్తి స్థాయిలో సాంకేతికత సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, ధాన్యం అమ్మకం నుంచి మిల్లు ఎంపిక చేసుకునే వరకు రైతుకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చే విధంగా ఈ ప్రణాళికలు ఉండబోతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో రైతుకి భరోసా ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని తెలిపారు. ఐదేళ్ల పాలన గురించి ఒక్క రోజు కూడా గర్వంగా చెప్పుకోలేని జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తమ పాలనలో అద్భుతాలు చేశామంటున్నారని లేనిపోని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు నిజాయితీ ఉంటే రైతులకు రబీ ధాన్యం బకాయిలు చెల్లించకుండా ఎందుకు బకాయిలు పెట్టారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో ఎక్కడా తగ్గకుండా నిజాయతీగా ప్రజల పక్షాన నిలబడుతోందన్నారు.

శుక్రవారం సాయంత్రం విజయవాడలో పది జిల్లాలకు చెందిన జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అనుసరించాల్సిన విధివిధానాలపై వర్క్ షాపు నిర్వహించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతును ఆదుకునే విధంగా, రైతు కష్టపడి పండించిన ప్రతి గింజకు భరోసా ఇచ్చే విధంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించబోతున్నామని తెలిపారు. అందుకు సన్నద్ధంగా పది జిల్లాలకు చెందిన జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్, కో ఆపరేటివ్, వ్యవసాయ శాఖల అధికారులతో వర్క్ షాపు ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో ఈ వర్క్ షాపులు నిర్వహిస్తాం. సుమారు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకీ గౌరవం ఇచ్చే విధంగా, కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాంకేతికతను ఉపయోగించి ముందుకు వెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కొనుగోళ్లు పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశాము. రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందితో పాటు క్షేత్ర స్థాయిలో రవాణాకి ఇబ్బందులు లేకుండా పెద్ద సంఖ్యలో లారీలు సిద్ధం చేస్తున్నాం. జీపీఎస్ కి అనుసంధానం చేసి ప్రతి బస్తా ట్రాన్స్‌పోర్టు డేటా తెలుసుకునే విధంగా ఏర్పాటు చేశాం. పూర్తి స్థాయిలో సంచులు సిద్ధం చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట మేరకు ధాన్యం మిల్లరుకు అప్పగించిన 48 గంటల్లోపు రైతుల బ్యాంకు ఖాతాలకు డబ్బు చెల్లించేందుకు సిద్ధమవుతున్నాం. వ్యవసాయ రంగానికి పూర్తి భరోసా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల తెలిపారు.

**రైతుకి అండగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజులు నిండిన సందర్భంగా క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో రైతుకి అండగా నిలిచే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమలు చేస్తాం. సాంకేతికత ఉపయోగించి డబ్బు చెల్లించేందుకు సిద్ధమవుతున్నాం. అక్టోబర్ 1వ తేదీ నుంచి చేయబోయే కొనుగోళ్లలో రైతులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తాం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి ఎకరానికి పరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నాదెండ్ల చెప్పారు.

**బకాయిలు ఎందుకు పెట్టారు?**

వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అద్భుతంగా పని చేశామని చెప్పుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నిజాయతీ ఉంటే గత రబీలో కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు రూ. 1674 కోట్ల బకాయిలు ఎందుకు చెల్లించలేదో సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత 30 రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం వదిలి వెళ్లిన బకాయిలు చెల్లించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలను, రైతులను ఏ విధంగా ఆదుకున్నామో అంతా చూశారు. జగన్ హయాంలో రూ. 11 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. వారి మాటల్లో నిజాయతీ లేదని మంత్రి నాదెండ్ల అన్నారు.

వర్క్ షాప్ లో పౌర సరఫరాల శాఖ ఎండీ వీర పాండియన్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా 100 రోజుల పాలన

- మంత్రి గొట్టిపాటి రవికుమార్





బాపట్ల(చైతన్యరథం): పంచాయతీలు బలంగా ఉంటేనే గ్రామాలు, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాలు శుక్రవారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా జరిగాయి. సంతమాగులూరు మండలం, మిన్నేకళ్లు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను పరిష్కరించాలని సభాముఖంగా అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందని చెప్పారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.3 నుంచి రూ.4 వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6 వేలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశాం, అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని తెలిపారు.

ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో విజయవంతమయ్యారన్నారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ నిరంతరాయంగా ఇస్తామన్నారు. మిన్నేకళ్ళు గ్రామానికి రూ.4.20 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, ఎండిఓ లక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు, ఎంపీపీ యలమంద, సర్పంచ్ ఎం గోవిందమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ

**- అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ రూ.67,29,398**

**- రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు రూ.25 లక్షలు**

**- ఉప ముఖ్యమంత్రి పవన్‌కు అందజేత**



అమరావతి(చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం పలువురు విరాళాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ద్వారా చెక్కులు అందించారు. శుక్రవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ తరఫున రూ.67,29,398 చెక్కును పవన్ కల్యాణ్‌కి అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బి.యువ షణ్ముఖ, అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ ఫరూక్ జాన్, ప్రధాన కార్యదర్శి బి.శంకరరావు దొర, తదితరులు పాల్గొన్నారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఒక రోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగం అధ్యక్షులు చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వడ్రాణమ్ మార్కండేయ బాబు పాల్గొన్నారు.

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి వెంకట లక్ష్మి రూ.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇచ్చారు. అదే విధంగా నియోజకవర్గం నుంచి అందిన రూ.4.82 లక్షల విరాళానికి సంబంధించిన చెక్కులను కూడా పవన్ కల్యాణ్‌కి అందచేశారు.

**నటుడు ఆది రూ.3 లక్షలు విరాళం**





యువ నటుడు ఆది గ్రామ పంచాయతీలకు రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కులను పవన్ కల్యాణ్‌కి అందించారు. వరద పీడిత గ్రామమైన ఎ.కె.మల్లవరం (పిఠాపురం నియోజకవర్గం) పంచాయతీకి రూ.లక్ష ఇవ్వాలని నిర్ణయించారు. మరో రూ.2 లక్షలు తన స్వగ్రామం పల్లామల్లి గ్రామ పంచాయతీ (ప్రకాశం జిల్లా)కి ఇచ్చారు. ఆది మాట్లాడుతూ వరదలతో అతలాకుతలమైన పరిస్థితుల్లో రూ.6 కోట్లు విరాళం ఇచ్చి పవన్ కల్యాణ్ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపారన్నారు. నేరుగా పంచాయతీలకు విరాళం ఇవ్వవచ్చని తెలిసి నా వంతుగా రూ.3 లక్షలు అందించానన్నారు.

# ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం

**- చంద్రబాబు రాగానే ప్రక్షాళన మొదలెట్టారు**

**- తిరుమల లడ్డూ వివాదంపై రమణ దీక్షితులు**



తిరుమల: పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించటంపై టీటీడీ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు స్పందించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకులపై ఆరోపణలు చేశారు. గత ఐదేళ్లుగా నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయిందని పేర్కొన్నారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి ప్రసాదాల్లో వినియోగించడం అపచారమని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు టీటీడీ ఛైర్మన్, ఈవో దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని వాపోయారు. తోటి అర్చకులెవరూ వారి వ్యక్తిగత కారణాల వల్ల ముందుకురాలేదని చెప్పారు. నెయ్యి పరీక్షలకు సంబంధించిన తాజా ల్యాబ్ రిపోర్టులు చూశానని రమణ దీక్షితులు వెల్లడించారు. నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు అందులో ఉందని రమణ దీక్షితులు వివరించారు. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదని చెప్పారు. తిరుమలను ప్రక్షాళన చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకోసం ఎన్నో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నెయ్యిని కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రభు త్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామని రమణదీక్షితులు తెలిపారు. నెయ్యి కల్తీ మీద సరైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# శ్రీవారి లడ్డూపై వివాదం కలచివేసింది

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



హైదరాబాద్: తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారంటూ వస్తున్న వార్తలు తనను ఎంతగానో కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెంకయ్యనాయుడు 'ఎక్స్ 'లో పోస్టు చేశారు. తిరుమల శ్రీవారు కోట్లాది భక్తుల ఇలవేల్పు. ఆ స్వామి ప్రసాదం ప్రతి భక్తుడు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తారు. భక్తులతో పాటు, వారి ఆత్మీయులకు కూడా శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని పంచటం మన పెద్దల నుంచి ఆచారంగా వస్తోంది. ఇంతటి ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న శ్రీవారి ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత మరింత కీలకం. అలాంటి పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైనా క్షమార్హం కాదు. నిజా నిజాలు నిగ్గుతేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రికి సూచించా. ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరా. అందుకు ఆయన సమ్మతించారని వెంకయ్య నాయుడు ట్వీట్ చేశారు.

# నీతి ఆయోగ్ సీఈఓను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్



ఢిల్లీ: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి భరత్ శుక్రవారం ఢిల్లీలో నీతి అయోగ్ సీఈఓ బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యంను కలిశారు. ఉత్పాదక రంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోగతి, విజన్ -2047తో పాటు రానున్న ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేయనున్న విధానాలపై చర్చించారు. దీంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి అనేక అంశాలపై వివరంగా బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యంతో మాట్లాడినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణలను పెంచడంపై ఆయనతో జరిగిన చర్చ ఎంతో ప్రయోజనకరంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2047 విజన్‌తో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.

ముంబై నటి జెత్వానీ కేసు..

# వైసీపీ నేత విద్యాసాగర్ అరెస్ట్



విజయవాడ: ముంబై నటి కాదంబరీ జెత్వానీపై తప్పుడు కేసు పెట్టిన వ్యవహారంలో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. జెత్వానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. సాంకేతిక ఆధారాల సాయంతో ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో ఉన్న విద్యాసాగర్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు విద్యాసాగర్ తన స్నేహితుడి మొబైల్ వినియో గించారు. అయినా, సాంకేతికత సాయంతో నిందితుడిని పట్టుకున్నారు.

ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఇటీవల ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇందులో ఐపీఎస్ అధికారులు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్ని కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను ఏ1గా చేర్చారు. అతనితో పాటు మరికొందరు అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. తప్పుడు ఆధారాలు సృష్టించడం, డాక్యుమెంట్ల ఫోర్జరీ, తప్పుడు రికార్డులను రూపొందించడంతో పాటుగా పలు ఆరోపణల వంటి సెక్షన్ల కింద పోలీసులు కేసు పెట్టారు. ఈ కేసులో ఇప్పటికే ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

# వంద రోజుల్లోనే చరిత్ర సృష్టించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్

### ◆దొండపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో వంద రోజుల్లోనే 100కిపైగా మంచి పనులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కొత్త చరిత్ర సృష్టించిందని తెలుగుదేశంపార్టీ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో చేయలేని పనులు వంద రోజుల్లోనే చాలా చేశారన్నారు. ప్రభుత్వం సాధించిన ఈ విజయాలు చూసి రాష్ట్రం, దేశంలోని ఇతర రాష్ట్ర ప్రజలంతా ఆశ్చర్యపోతున్నారన్నారు. వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు సైతం కూటమి సర్కారును అభినందిస్తున్నాయని తెలిపారు. వినుకొండ మండలం దొండపాడులో శుక్రవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వినుకొండ ఎమ్మార్వో, ఎంపీడీవో హౌసింగ్ డిఇ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వంద రోజుల్లోనే సుపరిపాలనతో ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు రాజముద్ర వేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో జగన్ కేవలం రూ.250 పింఛన్ పెంచారని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రన్న, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మొదటి నెలలోనే ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారన్నారు. జగన్‌రెడ్డి రూ.14 లక్షల కోట్ల అప్పులు నెత్తిన



పెట్టిపోయినా సంక్షేమానికి ఏ చిన్న ఢోకా రానివ్వని ప్రభుత్వం తమదన్నారు. చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటించారని, ఒకటో తేదీనే ఉద్యోగులందరికీ జీతాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. మరోవైపు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 13 వేల 326 పంచాయతీల్లో ఏకకాలంలో గ్రామసభల నిర్వహణ ద్వారా కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. రూ.4,500 కోట్ల విలువైన ఉపాధిహామీ పనులపై తీర్మానాలు చేయించి ప్రపంచంలో సరికొత్త రికార్డు సృష్టించారని కొనియాడారు జీవీ. ఇవేకాక ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు చెల్లించి అన్నదాతను ఆదుకున్నామని, వైసీపీ హయంలో పంచాయతీల నిధులు ఎత్తుకెళ్లిన దుస్థితి నుంచి మళ్లీ వాటి నిధులు వాటికే అందిస్తున్నామన్నా రు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానికసంస్థల అభివృద్ధి కోసం రూ. 1452కోట్ల బకాయిలు విడుదల చేసి వాటి ఊపిరిని నిలబెట్టారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి రూ.5కే అల్పాహారం, భోజనం అందించడానికి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రజల భూములకు ఎసరు పెట్టే రాక్షస చట్టం ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేశామన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఏ హామీలు అయితే ఇచ్చారో ఆ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు.మాదినేని ఆంజనేయులు, మద్దూకూరి రామ బ్రహ్మం, మక్కెన కొండలు, వజ్రాల కృష్ణ రెడ్డి, మూతినేని ఏడుకొండలు, రామినేని రామాంజనేయులు, యాదగిరి రామయ్య, కర్లకుంట వెంకట నరసయ్య, కానాల వెంకటేశ్వర రెడ్డి, అన్నెం వెంకటేశ్వర రెడ్డి, మంత్రు నాయక్ భూక్యా మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు రావూరి చెంచయ్య, దొండపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల (చైతన్యరథం): నియోజకవర్గం,పుట్లూరు మండలం, చామవేముల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మొదటి 100 రోజుల్లో ఇచ్చిన హామీలల్లో ముఖ్యమైన 5 హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతినెలా 1వ తారీఖున ఇంటి వద్దకే పెన్షన్ అందించి ఇంటి పెద్ద కొడుకుగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని అని అన్నారు. రానున్న రోజుల్లో చెప్పిన ప్రతి హామీను నెరవేరుస్తామని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలియజేశారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మీడియా ముందుకువచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి కనీసం ప్రజలలో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసుకున్నాడని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్రానికి మరియు ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు తమ ఎమ్మెల్యే ఎవరు అని కూడా తెలియని పరిస్థితి నెలకొందనితెలిపారు.ఈ కూటమి ప్రభుత్వంలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతినెల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు.

## గురజాలలో ఘనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

పల్నాడు (చైతన్యరథం): గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం పిన్నెల్లి గ్రామం నందు ప్రభుత్వం ఏర్పడి 100 పూర్తయిన సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా, ఈ 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని ప్రజలకు యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, ఎమ్ పీడీవో కార్యాలయం సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, మరియు మాచవరం మండలంలో తెలుగుదేశం పార్టీ, బీజేపీ పార్టీ, జనసేన పార్టీల రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు,యువత, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రజాప్రభుత్వం

### ◆కాకినాడలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

కాకినాడ (చైతన్యరథం): ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమని కాకినాడ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన ప్రగతిపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గం పర్లోవపేట ఏఎమ్‌జీ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసినా, రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాపాలన సాగించిందని తెలిపారు. ఇచ్చిన మాటా ప్రకారం పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేయడమే కాకుండా, హామీ ఇచ్చిన మేరకు మూడు వేలతో కలసి ఏడు వేల రూపాయలను మొదటి నెల ఒకటవ తారీఖునే ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా ఒకటవ తేదీ సెలవు వస్తుందని లబ్దిదారులు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో ముందు నెల 30వ తారీఖునే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అయిన తరువాత ఇచ్చిన మాటప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి 16 వేల టీచర్ పోస్టులకు భర్తీ చేస్తున్నారని వివరించారు.



చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు అంతా ప్రజల కోసం అలుపెరుగని సేవ చేయడానికి సిద్ధంగా వున్నామని తెలిపారు. అనంతరం కొన్ని ప్రాంతాల్లో తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఓమి బాలాజీ, తుమ్మల సునీత, శివ,బిజెపి నాయకులు గట్టి సత్యనారాయణ, కో కన్వీనర్ గంగాధర్, మండల అధ్యక్షులు గాలి దేవర శేఖర్ జనసేన నాయకులు సిటీ వైస్ ప్రెసిడెంట్ అడబాల సత్యనారాయణ, మద్దుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజా పాలన

### ◆మన కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి

### ◆వంద రోజుల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ

### ◆ఇంటింట ప్రచారం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరులోని పీర్లచావిడి సెంటర్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే.. 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నివేదికను ప్రజలకు అందించారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులకు, గ్రామ ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని, గత 5 ఏళ్లలో కనిపించని మార్పు ఈ వంద రోజుల్లో కనిపిస్తోందన్నారు. మంచి ప్రభుత్వం అంటే ప్రజలు ప్రశాంతంగా జీవించడం అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రశాంత కొడవలూరును సాధించగలిగామన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.



సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తన తొలి 5 సంతకాలను ఐదు ముఖ్యమైన అంశాలపై పెట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై పెట్టి 16,437 ఉపాధ్యాయ నియామకాలకు పచ్చ జెండా ఊపారన్నారు. గతంలో ఉన్న 3 వేల పింఛనును వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని కొనియాడారు. ప్రతి నెలా 1వ తేదీనే పింఛను అందిస్తూ వారిని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో నాయకులను భాగస్వాములను చేయడం వల్ల స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మార్గం దొరుకుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసేస్తే.. మన చంద్రబాబు గారు ఒకేసారి 100 అన్నా క్యాంటీన్లను రీఓపెన్ చేసి 5 రూపాయలకే పేదలకు కడుపునిండా అన్నం పెడుతున్నారని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు అన్నారు. విజయవాడ వరదల నేపథ్యంలో సీఎం ఎంత కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా చూశానని, ఎక్కడా విశ్రాంతి అన్నది లేకుండా పనిచేశారని ఎమ్మెల్యే తెలిపారు.